SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

"ఆంధ్రపత్రిక" చందా రేట్లు

1-1-1967 నుండి	ఏజంటు ద్వారా రూ. పై.	పోస్టు ద్వారా రూ. పై
ఒక సంవత్సరం	44-00	51-00
ఆరు మాసాలు	22-00	25-50
మూడు మాసాలు	11-00	12-75
ఒక మాసం	3-75	4-25

దినపత్రిక 12 పైసలు ఆదివారం సంచిక 15 పైసలు

ఆంధ్రపత్రిక

Regd. No B. 506 FOUNDER DESOBHARAKA K. NAGESWARA RAO సంపుటం 53. సంచిక 284

ప్రముఖ మాసపత్రిక
భారతి
1967 జనవరి నెల సంచిక చదవండి!

విజయవాడ, మంగళవారం 17-1-1967 THE ANDHRA PATRIKA MORNING ఎడిషన్ 6 పుటలు : 12 పైసలు

సార్వత్రిక ఎన్నికలలో ప్రథమఘట్టం: నామినేషనులు దాఖలు ప్రారంభం

ఉయ్యూరు నుంచి కాకాని, పెంకిపాడులో అతివాద, మితవాద కమ్యూనిస్టుల పోటీ

బందరు, గుడివాడ లోక్‌సభ సీట్లకు, నందిగామ, నిడుమోలు అసెంబ్లీ స్థానాలకు కూడా నామినేషన్లు

విజయవాడ, జనవరి 16:

నాలుగవ సార్వత్రిక ఎన్నికల సందర్భంలో రాష్ట్రంలో శాసనసభకు, లోక్‌సభకు అభ్యర్థులుగా నిలవదలచినవారు ఇవాళ నామినేషన్లు దాఖలు చేయడం ప్రారంభించారు.

వాస్తవానికి 13 వ తేదీనుండి నామినేషన్లు దాఖలు చేయవచ్చునని ప్రభుత్వం ప్రకటించినా 13, 14 తేదీలు సంక్రాంతి సెలవులు, 15 వ తేదీ ఆదివారం అవడంచేత ఇవాళే ఈ కార్యక్రమం మొదలైంది.

ఈరోజు ముహూర్తం అంత మంచిది కాదన్న అనుమానంచే పలువురు అభ్యర్థులు, నామినేషనులు దాఖలు చేయకుండా ఆగారని తెలుస్తుంది. ముమ్మరంగా నామినేషనులుదాఖల కాకపోవచ్చునని తెలుస్తున్నది.

నందిగామ నియోజకవర్గంనుండి శ్రీకోటాల వెంకటేశ్వర్లు తమ నామినేషనును లూరోజా యిక్కడ రిటర్నింగ్ ఆఫీసరు శ్రీ ఎం. ఎస్. దాళాయిద్ద దాఖలు చేశారు. వీరు స్వతంత్ర పార్టీ అభ్యర్థి.

శ్రీ కట్టా అనంతరామప్రసాద్‌గూడా వీరికి పుట్టతుగా మరొక నామినేషన్ దాఖలు చేశారు.

పెంకిపాడులో మొట్టమొదటగా నామినేషన్ దాఖలు చేసిన అభ్యర్థి మితవాద కమ్యూనిస్టుపార్టీకి చెందిన మైనేని లక్ష్మణస్వామి. గతఎన్నికలలో కమ్యూనిస్టు అభ్యర్థిగానే గెలిచి మొన్న ఉక్కుఫ్యాక్టరీ సమస్యపై రాజీనామా చేశారు. అతివాద కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థిగా కిలారు వెంకటసత్యనారాయణ వరప్రసాదరావు నామినేషన్ దాఖలు చేశారు.

గుడివాడ లోక్‌సభ సీటుకు అతివాదకమ్యూనిస్టు అభ్యర్థిగా శ్రీ మైనేని నాగభూషణం, బందరు లోక్‌సభ సీటుకు అతివాద కమ్యూనిస్టు అభ్యర్థిగా శ్రీ మోహనరావు హనుమంతరావు నేడు బందరులో తమ నామినేషనులు దాఖలు చేశారు.

ఉయ్యూరు అసెంబ్లీ సీటుకు కాంగ్రెసు అభ్యర్థి శ్రీ కాకానివెంకటరత్నం, శ్రీకటారు వెంకటకృష్ణారావు, దులుపుచిలి సుమోహనరావు (కాంగ్రెసు డమ్మీలు) గార్లుకూడా నామినేషనులు దాఖలు చేశారు.

గుడివాడ అసెంబ్లీ సీటుకు అతివాద కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ పుట్టగుంట వెంకటసుబ్బారావు, అవనిగడ్డ అసెంబ్లీ సీటుకు అతివాద కమ్యూనిస్టు శ్రీ పినక బుచ్చి శ్రీ చల్లపల్లి శ్రీనివాసరావు (అతివాదులడమ్మీ) నామినేషనులు దాఖలు చేశారు.

నిడుమోలు అసెంబ్లీ సీటుకు అతివాద కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ పంటూరు బాసస్వామి, శ్రీ కట్టూ ఆంజనేయులు (డమ్మీ) నామినేషను దాఖలు చేశారు.

శ్రీ రాజాని, నామినేషను దాఖలు సందర్భంలో నిజాంపట్నం నుండి 101 కాళ్ల 23 బస్సులు 42 లారీలు, అయిదు కిలోమీటరు పైకిత్తుకోలాహలంగా గొప్ప పూలరేగింపు జరుపుకుంటూ బందరు వెళ్ళి రిటర్నింగు ఆఫీసరుముందు నామినేషను దాఖలు చేశారు.

ఉయ్యూరులో నామినేషన కోలాహలం

ఉయ్యూరు, జనవరి 16 : ఉయ్యూరు నియోజకవర్గం నుంచి రాష్ట్ర శాసనసభకు జరిగే ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థిగా నామినేషను దాఖలు చేయడానికి నేడు శ్రీ కాకాని వెంకటరత్నం బయలుదేరిన సందర్భంలో అసంఖ్యాకంగా ప్రజానీకం ఉయ్యూరు పట్టణంలో జయజయధ్వానాలు చేశారు. మహిళలు కూడా మహాత్సాహంతో పాల్గొన్నారు. తారీలు, ప్రయోగాలు బస్సులు, చిన్నకారులు పూలరేగింపుగా బయలుదేరాయి. పిల్లలు, పెద్దలు పూలరేగింపులో పాల్గొన్నారు.

విజయవాడ తూర్పు, పశ్చిమ నియోజకవర్గాలలో పోటీచేసే అభ్యర్థులెవరూ ఇంకా నామినేషన్లు దాఖలు చేయలేదు. రేపు దాఖలు చేయవచ్చునని తెలుస్తోంది. ఇక్కడ రిటర్నింగ్ ఆఫీసరు విజయవాడ పురపాలకసంఘ కార్యదర్శి శ్రీ బి. రవీంద్రనాథ్. నందిగామ, అగ్గయ్యపేట నియోజకవర్గాలకు ఎం. ఎస్. రాజాత్రి రిటర్నింగ్ ఆఫీసరు. కంకిపాడు, పెనమలూరు నియోజకవర్గాలకు ఇన్‌కంటాక్స్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అడుసుమిల్లి వెంకటరత్నం రిటర్నింగ్ ఆఫీసర్. (యు.ఎన్.ఐ.)

పోటీ చేయడానికి 10 మంది కాంగ్రెసు అభ్యర్థుల వైముఖ్యం

హైదరాబాద్, జనవరి 16 : ఏదో కారణంవల్ల ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్థానాలకు పోటీచేయడానికి ఎన్నికచేసిన కాంగ్రెసు అభ్యర్థులలో 10 మంది తమ టికెట్లను వదులుకున్నారు. వీరిలో నలుగురు శాసనసభ్యులు.

తమను ఎన్నికచేసిన నియోజకవర్గం నుంచి ఎన్నికలలో గెలిచే అవకాశ లేదని కనీసం నలుగురు అభ్యర్థులు తెలియపరచడం జరిగింది. (యు.ఎన్.ఐ.)



భారత ఇంజనీర్లు స్వయంగా డిజైనుచేసి తయారు చేసిన ''రేవతి ఎం. కె. 1'' విమానం తొలి ప్రయాణం ఈ నెల 13 న ఢిల్లీ విమానాశ్రయం నుంచి జరిగినప్పుడు. తీసిన ఫొటో.

స్వామి కరపత్రజీ మహారాజ్ అరెస్టు

న్యూఢిల్లీ, జనవరి 16: గోరక్షా ఉద్యమ ప్రముఖ నాయకుడు స్వామి కరపత్రజీ మహారాజ్‌ను నేటి ఉదయం ఇక్కడ అరెస్టు చేశారు.

ప్రదర్శనలపై విధించిన నిషేధాజ్ఞ ఉల్లంఘించనందుకుగాను స్వామి కరపత్రజీని, సు 200 మంది వలంటీర్లను నిర్బంధంలోకి తీసుకున్నట్టు పోలీసులు చెప్పారు.

గోధనను సంపూర్ణంగా నిషేధించాలన్న తన కోర్కెను ఎరిగించి వత్తిడి చేసేందుకుగాను నేటినుంచి 12 రోజుల నిరాహారదీక్ష ప్రారంభించనున్నట్టు స్వామి నిన్న ప్రకటించారు.

బ్రిటిష్ ప్రధాని విల్సన్

లండన్, జనవరి 16 : ఐరోపా సమిష్టి నిధిలో చేరేటందుకు బ్రిటన్‌కుగల అవకాశాలను పరిశీలించేటందుకు బ్రిటిషు ప్రధాన మంత్రి శ్రీ హెరాల్డ్ విల్సన్, విదేశాంగమంత్రి శ్రీ జార్జి బ్రౌన్ త్వరలో రోమ్ పయనమై వెళ్లారు.

గోవాలో జనవాక్య సేకరణ కోలాహలం

ఉత్సాహంతో ఓట్లు వేయడానికి బారులు తీర్చినిలుచున్న ప్రజానీకం: నేడే లెక్కింపు

పనాజి, జనవరి 16 : భారత్‌లో ప్రథమంగా జరుగుతున్న జనాభిప్రాయ సేకరణలో వోటుచేయడానికి గోవాలోని వివిధ పోలింగ్ బూత్‌లవద్ద చలిని కూడా లెక్కచేయకుండా స్త్రీలు, పురుషులు పెద్దగా బారులు తీరి వోట్లుచేయడం ప్రారంభం కావడానికి ఒకగంట ముందుగానే నుంచున్నారు.

1961 డిసెంబర్‌లో విమోచన పొంది నప్పటినుంచి ఈ కేంద్రపాలిత ప్రాంతాల భవిష్యత్తు విషయమై ఏర్పడిన ఆందోళన పరిష్కారం కాగలదని విశ్వసించడం జరుగుతున్నది.

వోటుచేయడానికి వచ్చిన స్త్రీపురుషులలో యువతరానికి చెందినవారు ఉన్నారు. కొన్ని పోలింగ్‌బూత్‌లవద్ద వారికి వోట్లు ఎక్కడానికి కేయూత ఇవ్వవలసి ఉన్నది. సన్యాసినులు, మతగురువులు, ప్రభుత్వోద్యోగులు, పూజారులు, కలేమిటి అన్నివృత్తులవారు బారులుతీరి వోటు చేయడానికి నిలబడినవారిలో ఉన్నారు.

1963 లో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో వోటు భవ్యుడు జరుగుతున్న జనవాక్య సేకరణలో వోటు చేయడంవల్ల ఉత్సాహం అధికంగా వ్యక్తం అవుతున్నది.

నగరంలోని ఒక పోలింగ్‌బూత్‌వద్ద గోవన్ ఐక్యసంఘటన నాయకుడు డాక్టర్ జాక్విస్ సిక్వేరియా ఉదయం 8 గంటల ప్రాంతంలో మొదటగా వోటు చేశారు. తరువాత వోటింగు పర్యవేక్షకుల ఆయన కుటుంబ సభ్యులందరు వోటు చేశారు.

తమకు 80 శాతంలో విజయం లభిస్తుం

(మిగతా 2 వ పేజీలో)

శ్రీ ఎం. సి. చాగ్లా జకర్తా రాక

జకర్తా, జనవరి 16 : ఇండోనీసియా ప్రభుత్వం ఆహ్వానంపై లయందు రోజుల పర్యటన నిమిత్తం భారత విదేశాంగ మంత్రి శ్రీ ఎం. సి. చాగ్లా నేడిక్కడకు వచ్చారు. తన మిత్రదైన ఇండోనీసియా విదేశాంగ మంత్రి శ్రీ ఆదమాలిక్‌తో కలుసుకొనడమే తన పర్యటన ముఖ్య ప్రయోజనమని ఆయన ఇక్కడ పత్రికా విలేకరులకు చెప్పారు.

చెన్నూర్, జనగాన్‌నుంచి కాంగ్రెస్ అభ్యర్థులచే నామినేషన్లు దాఖలు

ఎరంగల్, జనవరి 16: చెన్నూర్, జనగాన్ శాసనసభ నియోజకవర్గాలకు కాంగ్రెస్ అభ్యర్థులుగా శ్రీమతి ఎస్. విమలాదేవి, శ్రీ కమాలుద్దీన్ అహ్మద్‌లు నేడు వరంగల్ సబ్‌కలెక్టర్‌వద్ద తమ నామినేషన్లు దాఖలు చేశారు. ఈ జిల్లాలో మొదట నామినేషన్లు దాఖలుచేసినది వీరేనని తెలుస్తున్నది. (ప్ర.వి.)

చైనా సరిహద్దులో రష్యన్ యువజనులకు యుద్ధశిక్షణ

కిర్‌గిజియా రిపబ్లిక్‌లో కార్యక్రమం

మాస్కో, జనవరి 16 : చైనా సరిహద్దులోని ఒకసోవియట్ రిపబ్లిక్‌లో యువజనులు కొత్తరకం ఆటలలో సైనిక రిలే – పోటీ ఏడుతున్నారు. చైనాకు వ్యతిరేకంగా రక్షణ వ్యవస్థను పటిష్టం చేసుకునేందుకే ఈ కార్యక్రమం రూపొందించబడ్డట్లు స్పష్టమవుతోంది.

నేడు ఇక్కడకు అందిన స్థానిక వార్తా పత్రిక ఒకటి, ఆ యుద్ధక్రీడలను వివరించింది.

చైనా విధానాలు ''ప్రమాదకరమైనవి''గా ప్రవేశించాయంటూ, సోవియట్ వాయుకులు ప్రస్తుతం దేశవ్యాప్తంగా చేస్తున్న ప్రసంగాలకు ఇవి అనుగుణంగానే ఉన్నాయి.

మధ్యాసియాలో చైనా సరిహద్దులలో వున్న సోవియట్ కిర్‌గిజియా రిపబ్లిక్ రాజధాని ఫ్రంజే సమీపాన ఇటీవల ఈ యుద్ధక్రీడల ఏర్పాటు అయ్యాయి.

ఫ్రంజే పాటశాలల యువకులజట్టు ఇటీవల జరిగిన సైనికరిలేలో పాల్గొన్నట్లు ఆ రిపబ్లిక్ కమ్యూనిస్టుపార్టీ, ప్రభుత్వ నాయకత్వాన వెలువడుతున్న ''సోవియట్ స్కయాకిర్‌గిజియా'' వార్తాపత్రిక తెలియజేసింది.

రిలే సందర్భంగా కాంపస్, నావిగేటింగ్, రేడియో, ఫ్లాగ్‌కమ్యూనికేషన్లు, ప్రథమచికిత్స, మొదలైనవాటిలో పోటీలు ఏర్పాటుఅయ్యాయి సమూహాయుద్ధాలు కూడా జరిగాయి.

సోవియట్ విమానం ఒకటి ఆ ప్రాంతానికి వచ్చి, సరిహద్దును అతిక్రమిస్తున్న ఒక వ్యక్తిని కనుగొన్నట్లు సమాచారం అందజేసి, ఏ దిక్కున వెళ్లి అతణ్ణి పట్టుకోవాలో సూచించింది.

శిక్షణ పొందుతున్న యువజనులు వెంటనే ఆకైపువెళ్లి, సమీపాన అక్రమప్రవేశకుణ్ణి కనుగొన్నారు. అతడు ఏ దేశానికి చెందినవాడనా భావించబడ్డాడో ఆ పత్రిక పేర్కొనలేదుగాని, కిర్‌గిజియాసరిహద్దులో ఉన్నది చైనాటక్కటే.

బొంబాయి, జనవరి 16 : శ్రీ వి.కె. కృష్ణమేనన్, శ్రీ పాట్.ఆర్. గళలే చిన్న ఈశాన్య బొంబాయి, పశ్చిమ బొంబాయి నియోజకవర్గాలనుంచి లోక్‌సభకు తమ అభ్యర్థిత్వ పత్రాలను దాఖలుచేశారు.

పరంజా కూలి ఏడుగురు మృతి

నాగార్జునసాగర్ వద్ద దుస్సంఘటన

హైదరాబాద్, జనవరి 16 : ఇక్కడకు పందమైళ్ళ దూరంలోవున్న నాగార్జునసాగర్ డామ్ ప్రాంతంలో వెదురు కర్రల పరంజా ఒకటి నేటి ఉదయం 10 30గంటలవేళ కూలిపడడంతో ఏడ మంది మరణించారు. 78 మంది గాయపడ్డారు.

గాయపడినవారిలో 57 మందిని ఆసుపత్రికి తరలించడం జరిగిందని, వారిలో ఎవరికి ప్రాణాపాయం లేదని నాగార్జునసాగర్‌వద్ద ప్రభుత్వ ప్రజాసంబంధాల శాఖాధికారి పి. టి. ఐ. విలేఖరికి టెలిఫోన్ ద్వారా తెలియజేశారు.

ఇండోనీసియా, భారత్

సింగపూర్, జనవరి 16 : ఇండోనీసియా భారత్ సంబంధాలు తగినంతగా మెరుగుపడ్డాయని భారత విదేశాంగమంత్రి శ్రీ ఎం.సి. చాగ్లా నేడిక్కడ పేర్కొన్నారు.

రాజమండ్రి మీదుగా విమానసర్వీసు ఏర్పాటు

ఐ. ఎ. సి. యోచన: వచ్చే నెలలో నిపుణుల బృందంచే స్థల పరిశీలన

మద్రాసు, జనవరి 16 : రాజమండ్రి మీదుగా విమాన సర్వీసు నిర్వహణను గురించి ఇండియన్ ఎయిర్‌లైన్స్ సంస్థ ఆలోచిస్తున్నదని, ఈ సందర్భంలో వచ్చే నెలలో సాంకేతిక బృందం రాజమండ్రి సందర్శించనున్నదని సంస్థ అధ్యక్షులు శ్రీ ఎ. ఎస్. బామ్ నే డిక్కడి పత్రికా విలేకరులకు తెలియ చేశారు.

ఇండియన్ ఎయిర్‌లైన్సు సంస్థకు చెందిన ఆంధ్రా విమాన సర్వీసులకు హైదరాబాద్ ప్రధానమైన స్థావరం కాగలదని ఒక ప్రశ్నకు సమాధానంగా శ్రీ బామ్ తెలియజేశారు.

ప్రస్తుతం ధార్జీలలో ఎలాంటి హెచ్చింపు లేకుండా మద్రాసు మీదుగా హైదరాబాద్ కలకత్తాల మధ్య సరాసరి కార్వెల్ విమాన

మిగతా 2 వ పేజీలో





అందులలో నేయబడిన 'GWALIOR SUITING' మార్కు కోసంచూడండి అదేమీకు గ్యారంటీ

నోటీసు

శ్రీకాకుళంజిల్లా, పిట్టాడ గ్రామంలో స.నెం. 175, 190లోని పంచాయితీ భూములను 1954 లో రిజిష్టరీ క్రయపత్రద్వారా పేరుదలుచుకున్నవారు తమ పేరుమీద రిజిష్టరు చేసికొన్నవారు, క్రొత్తగా కొన్నవారు, జీవితకాలం జీవించివున్నంతవరకు మాత్రమే ఆ భూములు తమవి అని నమ్మి వాటిమీద బుణములు చేయుచున్నట్లు తెలిసినది గనుక వారు బుణములు చేయుచున్నట్లు తెలిసిన వారు మాత్రము బాధ్యులవుతారు. వంశపారంపర్యంగా వచ్చిన భూమి గురించి W/o V.V.S.ChalapatiRao.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వేలము నోటీసు

ఇందుమూలముగా దూరమైనందికి తెలియజేయడమేమనగా కర్నూలు జిల్లా ఆత్మకూరు ఫారెస్టు డివిజనులోని కలపు, పోలు, వంటచెరుకు, సాప్టువుడ్ యిడారాలు మరియు తుంగేడుచెక్క, రేలచెక్క, పాడుపీకులుయిడారాం 1967వ సంవత్సరం ఫిబ్రవరి నెల 6వ తేదీన 11గంటలకు ఆత్మకూరు జిల్లా ఆటవీశాఖాధికారి వల్లగాని, వారి ప్రతినిధి వల్లగాని జిల్లా ఫారెస్టు ఆఫీసు ఆవరణలో బహిరంగముగా వేలము చేయబడును. వలయువారు ఆత్మకూరు జిల్లా ఆటవీశాఖాధికారిని స్వయముగాగాని, పోస్టుద్వారాగాని సంప్రదించి వివరములు తెలుసుకొనవచ్చును.

(సం.) యం. కమల్ నాయుడు,
కర్నూలు జిల్లా. } జిల్లాఆటవీశాఖాధికారి
తేది: 14.12.66. } ఆత్మకూరు.

వీరఘట్టం పంచాయితీ వేలం నోటీసు

28—1—1967తేదీ మధ్యాహ్నం 3గంటల నుండి వీరఘట్టం పంచాయితీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారిచేగాని లేక వారి అధికారము పొందబడినవారిచేగాని పదరు పంచాయితీ ఆఫీసు వద్ద 1967—68 సం. రంకు వీరఘట్టం పంచాయితీ రోజువారీ మార్కెట్టు, కారు అండు బస్సుస్టాండులలో ఫీజులు వసూలు చేసుకునే గుత్తలమ్ము, బస్సుస్టాండులో ఆరు ప్లాటుల స్థలములను ఆక్రమించుకునే గుత్తలమ్ము బహిరంగముగా వేలం జరిపించబడునని ప్రకటించడమైనది. షరతులు వగైరా వివరములు ఆఫీసు పనిచేయువేళలలో పొందవచ్చును.

డి అప్పలనాయుడు,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

వీరఘట్టం పంచాయితీ

టెండరు నోటీసు

శ్రీకాకుళంజిల్లా వీరఘట్టంపంచాయితీలో ఈ క్రింద వివరింపబడిన పనులు జరిపించుటకుగాను 28—1—1967తేదీ మధ్యాహ్నం 2 గంటలవరకు పంచాయితీ ఆఫీసు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారిచేగాని లేక వారి అధికారము పొందబడినవారిచేగాని సీలువేయబడిన టెండర్లు తీసుకొనబడి అదేరోజు గం. 2—30 ని. లకు హాజరుగానున్న టెండరుదారుల్ల లేక ఏజంట్ల సమక్షమున తెరువబడును. షరతులు వగైరా వివరములు ఆఫీసు పనిచేయు వేళలలో పొందవచ్చును.

పని వివరం

1. హైవేస్ జంక్షను నుండి ప్రోజు చేయబడినబస్సుస్టాండురోడ్డుకుకర్రువాలుకట్టుట. ఎస్టిమేటు విలువ : రు. 2500.
2. చాకలి వీధిలో మెటలు రోడ్డు వేయుట. ఎస్టిమేటు విలువ : రు. 1500.
3. బొర్నాలవీధిరోడ్డు జంక్షనునుండి వడ్డి వీధి రోడ్డు మెటలింగు చేయుట. ఎస్టిమేటు విలువ : రు. 1400.
4. పి.పి. రోడ్డు జంక్షనునుండి తెలగవీధి కల్వర్టువరకు మెటలు రోడ్డు వేయుట. ఎస్టిమేటు విలువ : రు. 600.

డి అప్పలనాయుడు,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ ట్రైబ్స్ కో-ఆపరేటివ్ ఫైనాన్స్ మరియు డెవలప్ మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్, విశాఖపట్టణం 2.

ఆంధ్రప్రదేశ్‌లోని కొండజాతులవారి ఆర్థిక నికాసుముకై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమువారిచే ఏర్పరచిన సంస్థ.

అడ్డాకులు, చింతపండు, కరక్కాయలు తేనె, కొండనీలుళ్లు, కాగుపప్పు, విప్పపప్పు, నుగునీడి పిక్కలు వగైరా దినుసుల అమ్మకదార్లు,

పై వస్తువులే కొనబడిన వస్తువులు ఈ దిగువ నుదహరించిన ప్రదేశములలో వాటి కెదురుగా చూపబడిన వారపు రోజులలో మేనేజర్లచే బహిరంగ వేలంచేసి అమ్మబడును.

స్థలము		బహిరంగవేలము వేయు వారపు రోజు పేరు.
1. నర్సీపట్నం	—	శనివారము
2. కృష్ణాదేవిపేట	—	సోమవారం
3. మాడుగుల	—	సోమవారం
4. గుమ్మలక్ష్మీపురం	—	బుధవారం
5. శృంగవరపుకోట	—	శుక్రవారం
6. శీతంపేట	—	సోమవారం
7. సాలూరు	—	ఆదివారం
8. పరేశ్వరం	—	గురువారం
9. గోకవరం	—	సోమవారం
10. కన్నాపురం	—	బుధవారం

ఇత వివరములకై పాటదారులు జనరల్ మేనేజరువార్నిగాని, ఆయా సాన్టైటీల తాలూకు మేనేజర్లనుగాని సంప్రదించగలరు.

కె ఓబయ్య, I.A.S.
జనరల్ మానేజరు.

పరోక్షంగా పరిరక్షణ చైనా ధోరణి

చాగ్లా హెచ్చరిక: ఇండోనీసియాతో చర్చించనున్నట్లువెల్లడి: జకార్తాకు ప్రయాణం

బొంబాయి, జనవరి 16 :

ఎక్కడికు వెళ్ళినా చైనాను గురించి దర్పించకుండా ఉండడం ఎవరికీ సాధ్యంకాదని, భవిష్యత్తుకు చైనా ఒక పెద్ద ప్రశ్నార్థక చిహ్నం వంటిదని విదేశ వ్యవహారాలమంత్రి శ్రీ ఎం. సి. చాగ్లా నేడు పేర్కొన్నారు.

ఇండోనీసియా, బర్మాలో పర్యటించడానికి శ్రీ చాగ్లా నేడు జకార్తాకు బయలుదేరి వెళ్లేముందుగా శాంతాక్రజ్ ఎయిర్‌పోర్టులో పత్రికావిలేఖరులు ప్రశ్నలకు సమాధానం చెప్పారు:

ఇండోనీసియన్ నాయకులతో చర్చించే అంశాలలో చైనా విషయం కూడా ఉంటుందా అని ప్రశ్నించగా అది తప్పక చర్చకు రాగలదని శ్రీ చాగ్లా అన్నారు.

భారత—ఇండోనీసియాల మధ్య సన్నిహితం గల సాంస్కృతిక బంధాన్ని చైనా స్వవలం చేయడానికి తాను యత్నించగలనని ఆయన అన్నారు. ఈ బంధం ప్రస్తుతం ఏమీ పని చేయని స్థితిలో ఉంది.

ఉభయదేశాలలోను తాము జరిపే పర్యటన కేవలం మిత్రత్వపూర్వక సందర్శనమే నని ఆయన పేర్కొన్నారు.

ఇండోనీసియా విదేశాంగమంత్రి శ్రీ ఆదం మాలిక్ ఇటీవల భారత్‌కు వచ్చారు. తమ జకార్తా పర్యటన అందుకు బదులుగా జరగేదని శ్రీ చాగ్లా పేర్కొన్నారు.

పరస్పరం ఆసక్తి కలిగిన అన్ని అంశాలపై ఇండోనీసియా విదేశాంగమంత్రితోను, ఇతర నాయకులతోను తాము చర్చలు జరుపగలరని ఆశిస్తున్నారు.

చైనాతోగల సమస్యల పరిస్థితి ఉన్నతాధికారులుగాగల రెండు దేశాల ప్రధానులు కలుసుకోగల రెండు దేశాల ప్రధానులు తగిన లేక సిద్ధాంత సంబంధమైన వేరువేరు అన్న అంశంలో శ్రీ చాగ్లా ఆధిపత్యమైన పత్రికా విలేఖరులు అడుగగా ఏదో ఒకటి కావచ్చునని లేదా రెండూ కావచ్చునని శ్రీ చాగ్లా అన్నారు. దీనిమీద నీవు పట్టుందో మనకు తెలియజేస్తారు.

మనం సామాన్యులం. మనం ఏదైన చెప్పేటప్పుడు అది మనకు అర్థం అవుతుంది. మన అర్థం మన స్వంతంగా ఉంటుంది. ఇతరులు దాని తేలికగా అర్థం చేసుకోగలుగుతారు. చైనావారు పక్షపాతులు. తమంతట తాము బహిర్గతం చేసుకోవడానికి వారికి దీర్ఘ వ్యవధి పడుతుంది.

ఆగ్నేయాసియాలో శ్రీ చాగ్లాకు ఇది ప్రథమ పర్యటన. దీనిని చాలా ముఖ్యమైనదిగా భావిస్తున్నట్లు ఆయన అన్నారు.

పశ్చిమ దేశం అంతా ముఖ్యమైనదని ఆగ్నేయ ఆసియా అంతేకాదు మరింత ముఖ్యమైనదని శ్రీ చాగ్లా అన్నారు.

విదేశ వ్యవహారాల కార్యదర్శి శ్రీ టి.ఎన్. కౌల్‌తోపాటు ఈ పర్యటనలో శ్రీ చాగ్లాతో పాటు మరికొందరు అధికారులు ఉన్నారు.

బొంబాయిలోని ఇండోనీసియన్ కౌన్సిల్ జనరల్ టుంటుమోహ్ విమానాశ్రయంలో శ్రీ చాగ్లాకు విందొకటి ఇచ్చారు.

బెంగుళూరు రవీంద్ర కళాక్షేత్రంలో తెలుగు నాటికల పోటీలు

సినీనటుడు శ్రీ ఎ. నాగేశ్వర రావుకు సన్మానం

బెంగుళూరు, జనవరి 15 : స్థానికరవీంద్ర కళాక్షేత్రంలో తెలుగు విజ్ఞాన సమితి ఆధ్వర్యంలో సినీ నటుడు శ్రీ ఎ. నాగేశ్వరావుకు సన్మానం, నాటికల పోటీ జరిగింది.

మైసూరు గవర్నరు శ్రీ వి. వి. గిరిప్రధాన అతిథిగా విచ్చేశారు.

నేషనల్ ఎంప్లాయీస్—నాటికల్ లేబరేటరీ డైరెక్టరు డాక్టర్ పల్వార్, అధ్యక్షత వహించారు.

శ్రీమతి సరస్వతి బాయ్ గిరి సన్మానపత్రం అందజేశారు.

నాటికల పోటీలో ఈ క్రింది నాటికలకు బహుమతులు లభించినవి.

ఆంధ్ర మహిళ, (భారత్ ఎలక్ట్రానిక్స్) వారు ప్రదర్శించిన దంత వేదాంతం నాటికకు ప్రథమ బహుమతి, నేషనల్ ఎంప్లాయీస్ నాటికల్ లేబరేటరీకి చెందిన బృందం ప్రదర్శించిన సైంటిస్టు అనే నాటికకు ద్వితీయ బహుమతి, ఎల్క్ట్రానిక్స్ కమిషన్ ఇన్‌స్పెక్టరు కార్యాలయానికి చెందిన వారు ప్రదర్శించిన "సర్వోదయుడే" అనేదానికి మూడవ బహుమతి లభించినవి.

మధురై, జనవరి 16: ప్రభుత్వ ఎర్రస్కిన్ ఆసుపత్రి

ప్రధాన దంతవైద్యులు డాక్టర్ ఆర్. కె. లక్ష్మణన్ నేటి మధ్యాహ్నం తాను ప్రయాణం చేస్తున్న మోటారుసైకిల్ రోడ్డురవాణా బస్సును ఢీకొన్న ప్రమాదంలో మృతి చెందారు.

గోవాలో జనవాక్య సేకరణ

(1 వ పేజీ తరువాయి)

దని ఆయన పి. టి. ఐ. విలేఖరితో అన్నారు.

ముఖ్యమంత్రి శ్రీ దయానంద బాండోడ్కర్ ఉదయం 11 గంటలవరకు వోటు చేయలేదు.

లైసియం పోలింగ్ కేంద్రంలో వోటు చేయడానికి మహారాష్ట్ర ప్రభుత్వ రిజర్వు పోలీసుదళానికి చెందిన 500 ల మందిదాకా రాగా గోవాలో బక్కపలుచటి కాంగ్రెసు తీవ్ర నిరసనను తెలుపవలసి వచ్చింది. మహారాష్ట్రుల అధర్మాన్ని, జంకులేనితనాన్ని ఇది సూచిస్తున్నదని, సంబంధంగల అధికారులతో ఈ అంశం తాము వివరించడం జరిగిందని డాక్టర్ సాక్వెరియా పత్రికా విలేఖరులకు చెప్పారు.

మూడు, నాలుగు నెలలక్రితమే గోవానుంచి ఉపసంహరించినవారి పేర్లు తొలగిస్తానని ఎన్నికల ప్రధాన అధికారి శ్రీ కే. వి. కె. సుందరం నుంచి లిఖితపూర్వకమైన హామీ పొందినట్టు గోవా కాంగ్రెసు కోశాధికారి శ్రీ అప్పా కర్మార్కర్ పేర్కొన్నారు. అధికారులకు కాంగ్రెసు తన నిరసనను దాఖలు చేస్తున్నది.

నిన్న బొంబాయి నుంచి, బడులులేరిన 'రంపావతి', 'కొంకణసేవక్'లు వోటింగ్‌లో పాల్గొనడానికి ఎక్కువమంది ప్రజలను తీసుకు వచ్చాయి. నిన్న మార్మగోవాకుచేరిన 'జ్యోతి'లో కూడా ఎక్కువమంది వోటు చేయడానికి వచ్చారు.



1967—68 లో వివిధ సాంస్కృతికరంగాలలో పరస్పర సహకారంకోసం భారతప్రభుత్వానికి, ప్రసంగ విద్యాన సమితికి జరిగిన ఒడంబడికలో కేంద్ర విద్యాశాఖ కార్యదర్శి శ్రీ పి. ఎన్. కృపాల్, ప్రసంగ విద్యాన సమితి డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ సుల్తాన్ ఎస్. ఆలీషయ్య ఇటీలం సంతకాలు చేశారు.

'ప్రధాని పదవికి నాకూ అర్హత లేకపోలేదు'

పాటిల్ ప్రకటన: "మొరార్జీని చేరుకుని ఉంటే మంత్రివర్గం సమగ్రమయ్యేది"

న్యూఢిల్లీ, జనవరి 16 :

మొరార్జీ దేశాయ్‌ని మంత్రివర్గంలో చేర్చుకునిఉంటే ప్రభుత్వం మరింత సమగ్రమైందిగా అవిచేసేదనీ, ఇప్పటికీతిమ అభిప్రాయ మదేనీ, రైల్వేమంత్రి శ్రీ ఎస్ కె పాటిల్ యు ఎన్. ఐ. విలేఖరికి ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలియజేశారు.

(ఈ ఇంటర్వ్యూలో కొంత భాగం నిన్నటే ప్రచురించాం. మిగతాది ఈవేళ ప్రచురిస్తున్నాం. సం.)

సిండికేట్ ఆంటే అర్థం పార్లమెంటులో మెజారిటీ గల కొంత మంది ప్రజలు అని అర్థం. అయితే వారి పేరు, శ్రీ అతుల్యఘోష్ శ్రీ సంజీవరెడ్డి పేర్లు మాత్రమే పేర్కొనబడినవి. అయినే ఇంకా కామరాజు నిజలింగప్ప సి. బి. గుప్తా సుబ్రహ్మణ్యంలాంటి వారు కలరు. అంతే కాక ఒకే రీతిగా ఆలోచించి సలహాలు ఇచ్చే స్థితిలో వున్న వారు కొందరు కలరు. అయితే ముగ్గురినే ఎందుకు సూచించారో నాకు తెలియదు. మమ్మల్ని సంప్రదించడంకంటే ఇతర ప్రయోజనం ఏమీలేదు. కాని ఏ రాజకీయ పక్షంలో జనం ఏమీలేదు. కాని ఏ రాజకీయ పక్షంలో అయినా ప్రజలు కలసి విధానాన్ని మారుస్తారు. దీనికి మేము గర్విస్తున్నాము.

ప్రశ్న : ఎన్నికలయిన తర్వాత సిండికేట్ ప్రధానమైన పాత్ర నిర్వహించగలదని మీరు భావిస్తున్నారా ?

సమాధానం : కావచ్చు. మీ భావాలన్నీ ఒకటే. మాలో ఏమైన విభేదాలుంటే వాటిని పరస్పరాలు చేసుకోగలము. మీరు చెబుతున్న సిండికేట్ అర్థం ఇదే అయినట్టయితే దేశంలో మంచి పరిపాలనా నిర్వహణకు తోడ్పడే అభ్యర్థిని ఎన్నుకొనడంలో ఇది ప్రముఖ పాత్ర వహించగలదు.

ప్రశ్న : వచ్చే రెండేళ్లకు హిందీ భాషేతర ప్రాంతంవారు ప్రధాన మంత్రి కావాలని ఒక రాజకీయ నాయకుడు సూచించారు ?

సమాధానం : ప్రాంతీయ భాషా తటిలర పర్గ ప్రాతిపదికపై ఆలోచన పూర్వక పద్ధతి మొదలు దీనిని నిర్మూలనం చేయాలి. ప్రధాన మంత్రిని ప్రాంతీయ భాషా ప్రాతిపదికపై కాక యోగ్యతలను బట్టి ఎన్నుకోవాలి. పరిణామ పద్ధతిలో నాయకత్వం నిర్మితమవుతుంది. ప్రధాన మంత్రి అనే వ్యక్తి ఆకస్మికంగా ఆకాశంనుంచి వూడి పడరు. ఆయన నాయకత్వానికి తగిన విధంగా నిర్మితులు కావాలి. ఆయన ఏ ప్రాంతానికి చెందినా ఒక్కటే. జవహర్‌లాల్ నెహ్రూ ఉత్తమ వ్యక్తికనుక ఆయనను ఎన్నుకున్నాం. ప్రజలు ఆలోచించి ఏకాభిప్రాయంతో నిర్ణయిస్తారనే అభిప్రాయంతో కేబినెట్ ప్రభుత్వాన్ని మనకు ఇచ్చినందున లాల్ బహదూర్ శాస్త్రిని మనం ఎన్నుకున్నాం. ప్రతి నిర్ణయంపై జవహర్‌లాల్ నెహ్రూ అభిప్రాయం ముద్రింపబడి వుండేది కనుక ఆయన కాలంలో మనకు ఇది లేదు.

శ్రీమతి ఇందిరా గాంధిని మనం చరిత్రాత్మకమైన కారణం దృష్ట్యా ఎన్నుకున్నాము. ఆమె జవహర్‌లాల్ నెహ్రూవల్ల శిక్షణ పొందారు. ఆమె ఉత్తర ప్రదేశ్‌కు చెందిన వారయినందున తగినవారని మేము ఎన్నుకోలేదు. ప్రధాన మంత్రి ఉత్తరాది వారు కావచ్చు. దక్షిణాదివారు కావచ్చు. ప్రాంతీయ మాలకు చెందిన వారు కావచ్చు. ఇటువంటి ఆలోచన ప్రజాస్వామ్యాన్ని నాశనం చేస్తుంది కనుక ఇలాంటి ఆలోచనను మనం ప్రోత్సహించరాదు. డాక్టర్ రాధాకృష్ణన్ మన రాష్ట్రపతి. ఆయన ఉత్తమ వ్యక్తి. ఆయన హిమాలయాలకు చెందిన వారైనా నాకు అభ్యంతరం లేదు.

ప్రశ్న: సిండికేట్ సభ్యులు కొన్ని ప్రయోజనాలు ఆశించి ప్రస్తుత ప్రధానమంత్రిని ఎన్నుకున్నారని విమర్శిస్తారు. వారు ఆశించినదానికి తగ్గట్టుగా ఆమె వ్యవహరించటం లేదని, అందువల్ల వారికి ఆశాభంగం కలిగిందనీ కూడా వింటున్నాం.

సమాధానం : ఆ మాట నేను అనను. మేము ఆమెను ఎన్నుకున్నాం. పొరపాట్లు ఏవైనా జరిగివుంటే, అందుకు మేము అందరం బాధ్యులమే. ఇది భాగస్వామ్యంకాబట్టి నేను అట్లా అనలేను. లోపాలు ఏవైనావుంటే, దూరదృష్టి మంత్రివర్గానికి అని పరిస్తాయి. ఇందుకు ప్రధానమంత్రిదే బాధ్యత అని నేను అనను. అట్లా అనడం సమంజసం కాదు.

ప్రశ్న : ప్రస్తుత ప్రధానమంత్రిచే మళ్లీ ఆ పదవికి ఎన్నుకోవాలని శ్రీ చవాన్ అన్నారు. మీ అభిప్రాయమేమిటి ?

సమాధానం : అది ఇప్పుడు చర్చించవలసిన ప్రశ్నకాదు. ఎన్నికలముందుగా ఆ సమస్యను పట్టుకుంటుకునే వీలులేదు. దానివల్ల ప్రయోజనంలేదు. పైపెచ్చు ఆ వ్యక్తికి కూడా చికాకు కలిగించినట్లు అవుతుంది.

ప్రశ్న : మిమ్మల్ని అతిముఖ్యమైన ప్రశ్న ఒకటి అడుగుతున్నాను. 1967 లో ప్రధాన మంత్రిపదవికి మీరు అభ్యర్థిగా నిలుస్తున్నారా ?

సమాధానం : నేను అభ్యర్థినని ఎన్నడూ చెప్పుకోలేదు. అయితే అందుకు తగిన అర్హతలు నాకుపూర్తిగా లేవని నేను అనటంలేదు. ప్రధాన మంత్రిపదవికి కావలసిన అర్హతలకు సంబంధించి నంతవరకూ నేను మరేవరికీ తీసిపోను.

అయితే ప్రజాస్వామిక వ్యవస్థలో నన్ను నేను అలా ప్రదర్శించుకోలేదు. సమిష్టి అభిప్రాయాన్ని అనుసరించి నిర్ణయాలు చేసే మంత్రివర్గంలో ఎవరైనాసరే ప్రధానమంత్రి కావచ్చు.

ప్రశ్న : సభ్యులు కోరితే, మీరు కాదంటారా ?

సమాధానం : కాదనను. అయితే ప్రధాన మంత్రిపదవికి అభ్యర్థిగా నిలవాలేభావంలో నేను ఎన్నికలలో పోటీచేస్తున్నానని మీరు అనుకోవద్దు. ఏది ఏమైనా కొత్తగా ప్రధాన మంత్రికావడానికి ఎవరు తగినవారు అన్న విషయమై నిర్ణయానికి రావటంలో నా పాత్ర వుంటుంది.

ప్రశ్న : శ్రీ మొరార్జీ దేశాయ్‌వంటి వ్యక్తి మంత్రివర్గంలో ఉండాలని కొంతమంది అంటున్నారు.

సమాధానం : శ్రీ మొరార్జీ దేశాయ్ మంత్రివర్గంలో ఉండాలని ఆదినుంచీ నేను భావిస్తూనే ఉన్నాను. అప్పుడు ప్రభుత్వం మరింత సమగ్రంగాను, ఉత్తమంగాను ఉండేది. ఇప్పటికీ నా అభిప్రాయం అదే. ఇటీవల మంత్రివర్గంలో మార్పులు జరిగినప్పుడు కూడా నేను అందుకు ప్రయత్నించాను.

ప్రశ్న : మీరు మితవాదవర్గం అభిమానులనీ, అమితికా అభిమానులనీ కొందరు అంటున్నారు.

సమాధానం : ఇది మీరు అడిగిన ప్రశ్న లన్నిటిలోనూ తలమానికమైనది. ప్రత్యర్థిని దుష్ప్రచారంచేయడానికి ఇది తేలికమార్గం. ప్రజాస్వామిక సాంప్రదాయ వ్యవస్థ స్థానానికు కృషి చేస్తానని నేను దీక్ష తీసుకున్నాను. దానికి కట్టుబడి ఉన్నాను. అందరిపట్ల నాకు స్నేహభావం ఉంది. ప్రపంచ దేశాలమధ్య నేను నిష్పక్షపాతం చూపను. నన్ను నిజాయితీయాలనే భావంతో నేను పాశ్చాత్యరాజ్యాల అభిమానినని నా ప్రత్యర్థులు అంటున్నారు. నేనుభారతదేశాన్ని అభిమానిస్తున్నాను. ఇతరదేశాలపరంగా ఆ తరువాత వస్తుంది.

అమెరికా మనకు చేసినదానికి నేను ఆదేశాన్ని అభిమానిస్తున్నాను. ఆ దేశం నుంచి భారీ సహాయం లభించడానికి దాదాపు నేనే కారణమని చెప్పవచ్చు. రష్యాకుకూడా, ఆ మాటకువస్తే మనకు సహాయం చేసిన అన్నిదేశాలకు నేను కృతజ్ఞత తెలుపుకుంటున్నాను. దీని అర్థం నేను ఆ దేశాన్నో, మరొక దేశాన్నో అభిమానిస్తున్నానని కాదు.

భారతదేశం ప్రజాస్వామికదేశం. రాజ్యాంగ రీత్యా మనం ఆ విషయం ఆమోదించాం. అది మన జీవన విధానం అయింది. రష్యాప్రభుత్వ వ్యవస్థ అంటే నాకు ఇష్టంలేదు. అది ప్రజాస్వామ్యంకాదు. రష్యాపై వ్యక్తిగతంగా నాకు ద్వేషంలేదు. నా ప్రత్యర్థులు దీనినొక ఆయుధంగా వినియోగించుకుంటున్నారు.

మంత్రుల నియామకం జరిగినప్పుడుమైతం వారు అతివాదులు మితవాదులు అని కొందరు ఆలోచిస్తుంటారు. ఫలానావ్యక్తి మితవాది అని ముద్రవేసి, తాము కోరుకుంటున్న కొన్ని పదవులనుంచి ఆ వ్యక్తిని దూరం చెయ్యడానికి ప్రయత్నిస్తారు.

ఇటీవల మంత్రివర్గంలో మార్పులు జరిగినప్పుడు నేను దేశీయాంగమంత్రిని కావాలని ఆశించినట్లు కొందరు అంటున్నారు. నిజానికి దేశీయాంగమంత్రిపదవి నాకు ఇష్టమైనదే కాదని నేను ప్రధానమంత్రికి చెప్పాను.

ప్రశ్న : రాజకీయపార్టీలకు డబ్బు ఎక్కడనుంచి వస్తుంది. విదేశాలనుంచి అభ్యర్థనవుతుందని మీరు అనుకుంటున్నారా ?

సమాధానం : కమ్యూనిస్టులకు, అలాంటి ఇతరపార్టీలకు డబ్బు ఎక్కడనుంచి వస్తుందో నాకు తెలియదు. పారిశ్రామికవేత్తలు వారికి ఇవ్వరు. ప్రైవేట్ పరిశ్రమను నాశనం చేయటం వారి ధ్యేయం. ప్రభుత్వరంగం ఎవరికీ ఏమీ ఇవ్వదు. ప్రజాసామాన్యం వారికి డబ్బు ఇస్తుందని నేను అనుకోను.

ప్రశ్న : కాంగ్రెసుకు డబ్బు ఎక్కడనుంచి వస్తుంది ?

సమాధానం : కాంగ్రెసుకు పారిశ్రామిక వేత్తలనుంచి డబ్బు వస్తుంది. నేను పార్టీ కోసం కోటి రూపాయలు వసూలు చేస్తాను. ఇందులో లోపాయికారీ వ్యవహారమేమీలేదు. ఈ విషయంలో మనకొక చట్టం ఉంది. ఇది అంతా మీరన్నకు అతీతమైన విషయమే. స్వతంత్రపార్టీ, పి. ఎస్. పి., జన సంఘం, ఇత్యాది పార్టీలన్నిటికీ పారిశ్రామికవేత్తలే డబ్బు ఇస్తారు. ఇందులో తప్పేమీలేదు.

ప్రశ్న : ప్రదూదాలు సంభవించాయికాబట్టి రైల్వేమంత్రిపదవికి మీరు రాజీనామా చేయాలని కొందరు అంటున్నారు. ఇలాంటి పరిస్థితులలోనే లాల్‌బహదూర్‌శాస్త్రి మంత్రివర్గం నుంచి తప్పుకున్నారని కూడా వారు అంటున్నారు.

సమాధానం : ఇది కట్టుకథ. శ్రీ శాస్త్రి అప్పుడు పార్టీ కార్యక్రమాలకు అవసరమయ్యారు. ప్రమాదాలు సంభవించినంత మాత్రంచేత ఏమంత్రి రాజీనామా చేయడు. అట్లా అయితే రోడ్డుమార్గంలో కొన్ని ప్రమాదాలు తటస్థించాయికాబట్టి రవాణామంత్రి, కొన్ని ఆరిక విషయాలలో పొరపాట్లు జరిగాయికాబట్టి ఆర్థికమంత్రి, ఏ పొరపాటు జరిగినా ప్రధానమంత్రి కూడా రాజీనామా చేయవలసి ఉంటుంది.

ఈ సూచనకు నేను ఏ మాత్రం ప్రాముఖ్యం ఇవ్వను. మంత్రులు తమ విధానాలు విఫలమైనా లేకపోవు, ప్రమాదాలు సంభవించినంత మాత్రంచేత రాజీనామా చేయనవసరంలేదు.

ప్రశ్న : ఈ ప్రమాదాలకు అజ్ఞాతశక్తులే కారణమని మీరు అనుమానిస్తున్నారా ?

సమాధానం : ఇవన్నీ కూడా మానవులు కల్పించినవే. వీటిలో అధికభాగం విధ్వంసక చర్యమూలంగా తటస్థించినవి. విధ్వంసక చర్యలకు ఎవరైనాసరే పాల్పడవచ్చు. అది కష్టమైనదికాదు.

భారతానికు సోవియట్ నౌకలలో గోధుమ

శీఘ్రంగా తరలించేందుకు ఏర్పాట్లు

మాస్కో, జనవరి 16 :

భారతదేశానికి హుటాహుటిని పంపేందుకు సోవియట్ పల్లసముద్ర రేవు నోవోరోసిస్క్ వద్ద పెక్కు సోవియట్ నౌకలకు గోధుమ ఎక్కిస్తున్నారు.

భారతదేశంలో క్లిష్టంగా ఉన్న ఆహార పరిస్థితిని ఎదుర్కొనడానికి సోవియెట్ ప్రభుత్వం విరాళంగా ఇచ్చిన రెండు లక్షల టన్నుల గోధుమలో కొంత సరుకును ఈ నౌకలు చేరవేస్తాయి.

భారతానికు ఈ గోధుమను తరలించడానికి సోవియెట్ ప్రభుత్వం తన నౌకలలో అతి త్వరగా వెళ్లేవాటిని ఎన్నుకున్నది. ఇందుకు సోవియెట్ ప్రభుత్వం రవాణా చార్జీలు వసూలు చేయలేదు.

ఈ నౌకలు రెండు వారాలలో భారతీయ రేవులకు బయలుదేరుతాయనీ, మొదటి నౌక కలకత్తాకు, ఆ తరువాత మరికొన్ని నౌకలు బొంబాయికి వెడతాయనీ అధికార వర్గాలద్వారా తెలిసింది.

సోవియెట్ ప్రధాని శ్రీ ఎలెక్సీ కోసిగిన్ భారతప్రధాని శ్రీమతి ఇందిరాగాంధికి ఇటీవల వ్రాసిన ఒక లేఖలో ఈ విరాళం ఇవ్వజూపారు.

మొత్తం రెండు లక్షల టన్నుల గోధుమను ఫిబ్రవరి మాసాంతంలోగానైనా, మార్చి నెలారంభంలోగానైనా అందజేస్తారు.

తెలుగు భాషా చరిత్ర గ్రంథం

ఆంధ్ర సాహిత్య అకాడమీ నిర్ణయం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 16 : ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ కార్యనిర్వాహకవర్గం ఇటీవల యిక్కడ సమావేశమై, తెలుగు భాషాచరిత్రకు, తెలుగు గేయసాహిత్య చరిత్రను రూపొందించాలని నిర్ణయించింది.

తెలుగుభాషాచరిత్ర రచనాపథకాన్ని డాక్టర్ బి. హెచ్. కృష్ణమూర్తి సమకూరుస్తారు. గేయసాహిత్యచరిత్ర పథకం పని డాక్టర్ బి. రామరాజుకు అప్పగించబడింది.

'ఒరక్కుబల్' పుస్తకం వ్రాసినందుకు గాను భారత జ్ఞానపీఠంవే లక్షరూపాయల బహుమతిని అందుకున్న జి. శంకరకురూపను, సోవియట్‌భూమినుంచి 8 వేల రూపాయలు బహుమతిగా గ్రహించిన మహాకవి శ్రీశ్రీని అభినందిస్తూ కార్యనిర్వాహకవర్గం ఒక తీర్మానం చేసింది.

ఆధునిక తెలుగుసాహిత్యానికి బహుమతులు యిచ్చే పథకంక్రింద, 1967 లో సాహిత్య విమర్శపై ఉత్తమగ్రంథానికి కూడా 1,116 రూపాయలు బహుమతిగా యివ్వాలని నిర్ణయించింది. గతించిన అయిదు సంవత్సరాలకాలంలో ప్రచురితమైన ఉత్తమ విమర్శగ్రంథానికి ఈ బహుమతి లభిస్తుంది.

అప్రకటిత వ్రాతప్రతులు (కాగితంమీద వ్రాసినవి, తాటిఆకులమీద వ్రాసినవి) అన్నింటి సమాచారం సేకరించేందుకు సత్వరచర్యలు, గైకొనవలసిందిగా ప్రభుత్వాన్ని కోరాలని నిర్ణయించబడింది.

రాష్ట్రప్రభుత్వ మాజీ ఆస్థానకవి, కీర్తిశేషులు శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి శత జయంత్యుత్సవాలను ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ ఆధ్వర్యాన జరపాలని, శ్రీ శాస్త్రిగారి సాహిత్యశక్తిని గురించి ముగ్గురు పండితులచేత ఉపన్యాసాలిప్పించాలని నిర్ణయం జరిగింది.

మాండలిక పదకోశం

ఆంధ్రప్రదేశ్‌లోని మాండలిక పదాలకోశాన్ని తయారుచేసే పథకాన్ని అకాడమీ చేపట్టాలని నిర్ణయించటం జరిగింది. ఇందుకోసం విస్తరంగా పథకాన్ని సమర్పించవలసిందిగా శ్రీ మందరపూరు కోదండరామిరెడ్డిని కోరటం జరిగింది. ఇందులో వృత్తిపదాలు చేర్చటం జరగదు.

'తాళ్లపాకవారి పలుకుబడులు' పథకాన్ని శ్రీమతి కె. రామలక్ష్మి తయారు చేస్తారు.

ప్రభుత్వం కోరినమేరకు పర్యాయపదాలు, విరుద్ధార్థాలుగల నిఘంటువును ప్రచురించాలనీ, యిందుకోసం సమగ్రమైన పథకాన్ని సమర్పించవలసిందిగా డాక్టర్ పి. ఎస్. ఆర్. ఆప్పారావును కోరాలనీ కూడా సమావేశం నిర్ణయించినట్లు అకాడమీ కార్యదర్శి శ్రీ దేవులపల్లి రామానుజరావు తెలియజేశారు.

—:o:—

స్వతంత్రపార్టీ అభ్యర్థిపై దుండగుల దౌర్జన్యం

వరంగల్, జనవరి 16: పార్కల్ శాసనసభ నియోజకవర్గానికి స్వతంత్రపార్టీ అభ్యర్థిగా నిలబడుతున్న శ్రీ సి. హెచ్. రామిరెడ్డిని కొందరు గుర్తు తెలియని వ్యక్తులు తీవ్రంగా కొట్టినట్లు నేడక్కడ అధికారయుతంగా తెలియవచ్చింది. ఆయనను నుదురుపైన, ఇతర చోట్ల గాయాలతో ఎం. జి. ఎం. ఆసుపత్రిలో చేర్చారు

చైనాలో ప్రజలపై భీకర హింసాకాండ

'ప్రావ్దా' వెల్లడి: తీవ్రరూపంలో వర్గపోరాటం జరుగుతోందని చౌఎన్-లై

హాంకాంగ్, జనవరి 15:

చైనాలో ప్రారంభించబడిన సాంస్కృతిక విప్లవంలో ప్రస్తుతం కొనసాగుతున్న తీవ్రమైన వర్గపోరాటంలో మావో ఆలోచనా విధానానికే విజయం లభిస్తుందని ప్రధాని చౌ ఎన్ లై జోస్యం చెప్పారు.

ప్రస్తుతం ఖైదాలు పంచబడ్డున్న అల్బేనియా సైనిక ప్రతినిధివర్గ గౌరవార్థం నిన్న రాత్రి పెకింగ్‌లో ఏర్పాటు చేసిన విందులో మాట్లాడుతూ మావో విజయం శ్రామికవర్గ నియంతృత్వాన్ని సుస్థిర మొనర్చగలదని, సోషలిజం, కమ్యూనిజం నిర్మాణంలో ఖైదా పురోగమించడానికి స్వాగతించే ఇవ్వగలదని చౌ ఎన్—లై అన్నారు. మావోలో ఆలోచనా విధానం విజయాన్ని పొందితే, ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమానికి గొప్ప ప్రోత్సాహం అందించగలదని కూడా ఆయన చెప్పినట్లు పెకింగ్ రేడియో ప్రకటించింది.

సాంస్కృతిక విప్లవం తీవ్రమవుతున్న కొద్దీ సర్వ సంఘర్షణ విస్తృతమవుతోందని, అది పట్టణాలనుంచి గ్రామీణ ప్రాంతాలకు కూడా వ్యాపిస్తున్నదని చౌ ఎన్—లై తెలిపారు.

సాంస్కృతిక విప్లవం ఇప్పుడు తీవ్రంగాను, విస్తృతంగాను రూపొందినదని మొత్తం చైనాలో పక్క సంఘర్షణగా అభివృద్ధి చెందినదని ఆయన చెప్పారు.

చైనాలో కల్లోలం, విచ్ఛిన్నకర స్థితి: 'ప్రావ్దా' వివరణ

మాస్కో, జనవరి 15—"మావో ప్రేరేపించిన సాంస్కృతిక విప్లవం ఫలితంగా చైనా విచ్ఛిన్న మవుతోంది. అక్కడ అల్లకల్లోలం, సంఘర్షణలు జరుగుతున్నాయి. కార్మికుల పాక్షుల కాలరాచివేయబడుతున్నాయి. అని సోవియెట్ కమ్యూనిస్టు పార్టీ పత్రిక ('ప్రావ్దా') నేడు తెలిపింది.

మావో, ఆయన అనుచరుల విధానాలను వ్యతిరేకిస్తున్న కార్మికులను, రైతులను జాతులమైన బలప్రయోగం ద్వారా అణచివేస్తున్నారని ప్రావ్దా.

రష్యా విధానాలను పునరుద్ఘాటించేందుకు ఈ వ్యాసం వెలువడింది.

చైనాలో ప్రస్తుత పరిణామాలకు మావో చేపట్టిన మార్క్సిస్ట్ శాస్త్రీయ విధానాలే తప్ప, కమ్యూనిజం దిగజారి పోవడం కారణంకాదని పారిశ్రామిక సంస్థలకు, గ్రామాలకు రెడ్‌గార్డ్‌లను పంపడం ద్వారా సాంస్కృతిక విప్లవాన్ని బలవంతంగా కార్మికుల పైనా, రైతులపైనా రుద్దడానికి అక్కడి నాయకులు ప్రయత్నిస్తున్నారని 'ప్రావ్దా' వెల్లడించింది.

కాని రెడ్‌గార్డ్ కిరాతక చర్యలను కార్మికులు, రైతులు ప్రతిఘటిస్తున్నారని తెలిపింది.

షాంఘైలో రక్తపాతం

పెకింగ్ రేడియో ఒప్పుకోలు

హాంకాంగ్, జనవరి 15: షాంఘై నగరములో రక్తపాతంతో కూడిన సంఘటనలు జరిగినట్లు సాంస్కృతిక విప్లవం ప్రారంభమైన పిదప మొదటి తర్వాత పెకింగ్ రేడియో నేడు ప్రథమంగా అంగీకరించింది.

అదిలా వుండగా షాంఘైలోని ఒక గ్లాస్ ఫ్యాక్టరీలో విప్లవకర ఉత్తర కమిటీల గత వారంలో సాంస్కృతిక విప్లవాన్ని వ్యతిరేకించాయని మరొకటి వార్తా సంస్థ ప్రకటించింది.

పీపుల్స్ డెయిలీ ప్రకటన

ఒక్క చైనా భవిష్యత్తే గాక, మొత్తం ప్రపంచం భవిష్యత్తే యువజనులైన రెడ్ గార్డ్స్ చేతులలో వున్నదని ప్రపంచ విప్లవ ప్రజానీకం వరిగణిస్తున్నదని పీపుల్స్ డెయిలీ పత్రిక నేడు పేర్కొన్నది.

'పాత ప్రపంచాన్ని ధ్వంసం చేసి నవ ప్రపంచం సృష్టించండి' అన్న శీర్షిక క్రింద ప్రాసిన వ్యాసంలో రెడ్‌గార్డ్‌లు ఉద్యమాన్ని అవు తీవ్రతరం చేయడానికి పిలుపునిచ్చారని ఈ పత్రిక ప్రాసింది. వీరు మొత్తం ప్రపంచం దృష్టిని ఆకర్షించారని, వీరు పాత ప్రపంచాన్ని ధ్వంసంచేసి కొత్త ఎర్ర ప్రపంచాన్ని సృష్టిస్తారని పీపుల్స్ డెయిలీ పేర్కొన్నది.

'ప్రపంచ ప్రజలు విప్లవవాదులు సిద్ధంగా వున్నారు. తరువాతబాటుకు పిలుపు ఇచ్చారు సామ్రాజ్య వాదాన్ని, రివిజనిజాన్ని, అధికార్ధి వరోధులను నమ్ముచిట్టాలని కోరుతున్నారు. యువకులైన రెడ్‌గార్డ్ విప్లవకారులు ప్రపంచ విప్లవ ధరాలను ముందుండి నెడ్డ నెడ్డ అంగంలో పురోగమిస్తారు.' అని ఈ పత్రిక ప్రాసింది.

పీపుల్స్ డెయిలీ ఇంకా ఇలా అభివృద్ధి నిరోధక శక్తులు ఎన్నటికీ ప్రపంచ అమరూప తరువాతబాటు దరులు నిలవ వంతంగా నిరోధించ నిలిగారని భ్రమపడ్డారో అంటిన మరొకటి వార్తా సంస్థ వార్తలో తెల్పుతున్నాయి.

పీకింగ్‌లోని పీపుల్లో పలుకుబడి కల్గిన కొందరు నిన్నటి రోజు పోలీసు సిబ్బందిపై రెడ్‌గార్డ్‌లను "ఆ... ఆ... నిన్ను... నిన్ను... తీసుకుపోవడానికి" పెకింగ్‌కు వచ్చినట్లు, పెకింగ్ ఎర్రగార్డ్ పత్రిక ఒకటి ప్రకటించింది.

దేశీయాంగ శాఖామంత్రి శ్రీ చవన్ ఎన్నికల ప్రచారం, ఎన్నికలు ప్రశాంతంగా జరిపే పద్ధతుల విషయమై ఈనెల 6 వ తేదీన న్యూఢిల్లీలో పార్లమెంటుతోపాటు రాష్ట్ర రాజధానులలో చర్చించారు. ఎడమ నుంచి కుడికి: శ్రీయుతులు గోపాలరెడ్డి (పి. ఎస్. పి.) ఎస్. పి. గోరే (పి. ఎస్. పి.), చవన్, యు. ఎం. త్రివేది (జనసంఘ్), ప్రకాశ్ వీరేంద్ర (ఇండిపెండెంట్).

కృష్ణమీనన్ కమ్యూనిస్టు

బొంబాయి సభలో పాటిల్ ప్రకటన

బొంబాయి, జనవరి 15: శ్రీ వి. కె. కృష్ణమీనన్ కాంగ్రెస్‌నుంచి రాజీనామా చేయడంద్వారా తీసుకొన్న చర్యల్ల కమ్యూనిస్టువని రుజువుచేసుకున్నారని కైత్వేశాఖ మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ నేడిక్కడ అన్నారు.

బొంబాయి ప్రదేశ్ కాంగ్రెస్ సంఘం వారు ఏర్పాటు చేసిన కాంగ్రెస్ కార్యకర్తల సభలో శ్రీ పాటిల్ మాట్లాడుతూ యిలా అన్నారు. గత ఎన్నికలలో పోటీ చేసేందుకు కాంగ్రెస్ టిక్కెట్టును ఎవరికి యివ్వాలన్న విషయమై బొంబాయి ప్రదేశ్ కాంగ్రెస్ సంఘం నిర్ణయాలను తిరుకొనే ముందు శ్రీ మీనన్‌కు బొంబాయినుంచి ఒక టిక్కెట్టును యివ్వాలని కాంగ్రెస్ అధ్యక్షుడుగాని, ప్రధానమంత్రిగాని అడిగినా వద్దనలేని ఇంకో సభ్యుడుగాని ఎన్నడూ వాళ్ళ చెప్పలేదు.

వారే మనకు నన్ను కోరివున్నట్లయితే శ్రీ మీనన్‌ను అనుమతించి వి. పి. పి. పని ఒప్పించడానికి ప్రయత్నించి వుండేవాడిని. గత రెండు సార్లు కూడా ప్రధానమంత్రి నెహ్రూ ప్రోద్బలంవల్లనే మేము వి. పి. పి.ని ఒప్పించాలనుకున్నాం. శ్రీ మీనన్‌పట్ల వ్యక్తిగతమైన శత్రుభావం ఆనే ప్రశ్నే లేదు. శ్రీ మీనన్ కమ్యూనిస్టు తాలూ సోషలిజానికి వ్యతిరేకి అని నా నమ్మకం. కాగా కాంగ్రెస్ ప్రజాస్వామ్య సోషలిజాన్ని ప్రవేశపెట్టింది. ఈ సిద్ధాంత సంబంధమైన విభేదాలవల్లనే బి. పి. సి. శ్రీ మీనన్‌ను వ్యతిరేకిస్తోంది."

'భారతశ్రీ'గా మత్తయ్

పెయింట్ లిఫ్టింగ్‌లో సర్వీసెస్‌కు ఛాంపియన్ షిప్

విజయవాడ, జనవరి 15—నేటి రాత్రి ఇక్కడ ముగిసిన జాతీయ వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో సర్వీసెస్ జట్టు ఛాంపియన్‌గా ఎన్నికైంది. బర్డ్వాన్ ట్రాఫికింగ్ టీమ్‌ను వారు గెల్చుకొన్నారు. 1956 నుంచి ఈ టీమ్‌ను రైల్వేస్ జట్టు గెల్చుకుంటూ వస్తోంది.

ఎక్కువ పాయింట్లు సంపాదించిన మద్రాసు జట్టుకు జి. కుప్పుస్వామినాయుడు ట్రోఫీని బహూకరించారు.

నేడు జరిగిన శరీర దారుఢ్య పోటీలలో శ్రీ టి. కె. మత్తయ్ "భారత శ్రీ"గా ఎన్నికయ్యారు. దేశంతటినుంచి 40 మంది పైగా ఈ పోటీలో పాల్గొన్నారు.

'నేటి ఆందోళనలకు ప్రతిపక్షాలే కారణం'

వారిచర్యలు దేశపురోగతిని నిరోధిస్తున్నాయని ప్రధాని ఇందిరాగాంధి విమర్శ

రాయ్‌బరేలి, జనవరి 15—ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి నేడు తన సొంత పార్లమెంటరీ నియోజకవర్గమైన రాయ్‌బరేలీలో ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు.

శ్రీమతి గాంధి లక్నోకు వచ్చిన వెంటనే మోటారు కారులో 50 మైళ్ళ దూరాన వున్న బారేలీ చేరుకొన్నారు.

దారిలో హరిశ్చంద్రపూర్‌లో ఏర్పాటయిన ఒక సమావేశంలో శ్రీమతి గాంధి ప్రసంగిస్తూ, రాజకీయాలకు, మతానికి ముడిపెట్టవలదని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

గోవధ నిషేధం సమస్యను పరిశీలించడానికి ఒక సంఘాన్ని నియమించాలన్న ప్రభుత్వం ప్రతిపాదన గురించి ఆమె ప్రస్తావించారు. పూరీ శంకరాచార్యులు, తమ గురువుగారయిన ద్వారకా శంకరాచార్యుల పట్ల ప్రకారం నిరాహార దీక్షను విరమించగలన్న ఆశాభావాన్ని ఆమె వ్యక్తం చేశారు.

ప్రధానమంత్రి నేడు రెండు బహిరంగ సభలలో ప్రసంగించారు. సార్వత్రిక ఎన్నికలకు ముందు దేశంలో చెలరేగిన ఆందోళనలు "రాజకీయ ఉద్దేశాలతో మూటకొన్నవిగా" భావిస్తున్నారని ఆమె అన్నారు.

ఆర్థిక స్వయం సమృద్ధి కోసం, రక్షణ సన్నద్ధత కోసం దేశం ప్రణాళికాబద్ధంగా చేస్తున్న కృషికి ఈ ఆందోళనలు అవరోధం కలిగిస్తున్నాయన్నారు. ప్రతిపక్షాలవారే ఈ ఆందోళనలకు కారకులని పేర్కొన్నారు.

గోసంరక్షణ సమస్యపై "బిరిలింపులకు" ప్రభుత్వం లొంగబోదన్నారు.

కేరళలో కాంగ్రెస్ విజయావకాశాలు మెరుగుదల

ప్రధాని వివరణ

ఎర్నాకులం, జనవరి 15—కేరళలోని కొన్ని ప్రాంతాలలో కాంగ్రెసు గెలుపొందే అవకాశాలు మెరుగుపడినవని, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేటి ఉదయం ఇక్కడ పత్రికా విలేకరుల గోష్ఠిలో చెప్పారు.

శ్రీమతి ఇందిరాగాంధి కేరళ రాష్ట్ర పర్యటన నేటితో ముగిసింది.

పర్యటనానంతరం కేరళలో కాంగ్రెస్ విజయావకాశాలను గురించి మీరెలా అభిప్రాయపడుతున్నారని విలేకరులు అడగ్గా, కాంగ్రెసు గెలుపు అవకాశాలను గురించి తాపలభిప్రాయం ఎందుకు మార్చుకోవాలో తెలియటంలేదని, రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాలలో కాంగ్రెస్ విజయావకాశాలు మెరుగుపడినట్లు తమకు తెలియవచ్చిందని ఆమె అన్నారు.

సత్వర ప్రజాభిప్రాయాన్ని పరిశీలించటం పత్రికా విలేకరుల కర్తవ్యమని కూడా ఆమె చెప్పారు.

త్రివేణీ సంగమంలో 2 లక్షలమంది యాత్రికుల స్నానం

సంక్రాంతి సందర్భంగా

అలహాబాద్, జనవరి 15: మకర సంక్రాంతి పర్వదిన సందర్భంగా రెండు లక్షలమంది కిపైగా యాత్రికులు విస్న త్రివేణి సంగమంలో స్నానం చేశారు. అలహాబాద్ చుట్టుపక్కలనుంచి, మధ్యప్రదేశ్, అల్మోరా ఘర్వాల్ కొండ జిల్లాల నుంచి యాత్రికులు విశేషంగా వచ్చారు.

గంగానది తీరాన ఉన్న కల్పవాసకర్తల ప్రదేశానికి విపరీతంగా గిరాకీ తగిలింది. స్నానాల అనంతరము, యాత్రికులు మతసంస్థలు అక్కడ నెలకొల్పిన పూజా శిబిరాలకు వెళ్లి ప్రార్థనలు చేశారు.

సాగర్ ద్వీపంలో

మకరసంక్రాంతి సందర్భంగా దేశంలోని వివిధ ప్రాంతాలనుంచి వచ్చిన రెండు లక్షల మంది యాత్రికులు విస్న కలకత్తా సమీపంలోని సాగర్‌ద్వీపంవద్ద స్నానాలు చేశారు.

గాలిపటాల ఉత్సవంలో ఒకని మృతి

అహమ్మదాబాద్‌లో దుర్ఘటన

అహమ్మదాబాద్, జనవరి 15—మకర సంక్రాంతి పర్వదిన సందర్భంగా నిన్న జరిగిన గాలి పటముల ఎగురవేసే ఉత్సవంలో జరిగిన ప్రమాదాల ఫలితంగా ఒక వ్యక్తి మరణించాడు. మరి ముగ్గురు గాయపడ్డారు.

రాజపోకలకు అవరోధం కలిగిస్తూ రోడ్ల మీద నిలబడి గాలిపటాలు ఎగురవేసినందుకు ఇరవయి గాయాలు తగలటానికి కారకులయిన పందుకు, కనీసం 473 మంది నిన్న ఇక్కడ, అరెస్టయినారు.

విధేయులైన ఉద్యోగులకు అడ్వాన్సు ఇంక్రిమెంట్లు

కేరళ ప్రభుత్వం ఉత్తర్వు

తిరువనంతపురం, జనవరి 13: ప్రస్తుత ఎస్. జి. ఒ. ల సమ్మె కాలంలో కొత్తగా తీసుకున్నవారు కాకుండా పనిచేస్తున్న ఎస్. జి. ఒ. లకు అడ్వాన్సు ఇంక్రిమెంటు ఇవ్వాలని కేరళ ప్రభుత్వం ఉత్తర్వు జారీచేసింది. పోలీసు శాఖవారికి కూడా ఈ అడ్వాన్సు ఇంక్రిమెంటు ఇస్తారని అధికార ప్రకటన జరిగింది.

కొత్తగా తీసుకున్నవారుకాక సమ్మెకాలములో పనిచేసిన పోలీసులతోపాటు అందరికీ జీతాలు అలవెన్సు ఇవ్వడం జరుగుతుంది. అడ్వాన్సు ఇంక్రిమెంటు జీతాలు అలవెన్సు 1967 జనవరి అయిదవ తేదీనుంచి అమలులోకి వస్తాయి.

ఎస్. జి. ఒ. ల సమ్మె సందర్భంగా అధికారులు మొదలయిన వారిపై ఎస్మా ప్రయోగించిన అనంతరం మొదటి సందర్భంలో పబ్లిక్ సర్వీసు కమీషనును సంప్రదించి బర్తరఫ్ చేయడం జరుగుతుందని ప్రభుత్వం ప్రకటించింది.

పంజాబు కాంగ్రెసులో చీలికలు-రాజీనామాలు

ఫిరోజ్‌పూర్, జనవరి 15: పంజాబ్‌కు చెందిన 10 మంది ప్రముఖ కాంగ్రెస్ నాయకులు తమకు లభించిన కాంగ్రెస్ టిక్కెట్లను నిరాకరించి, పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేయడానికి నిర్ణయించుకొన్నట్లు నిష్పక్షపాతం వర్గంద్వారా తెలియవచ్చింది.

వచ్చే సార్వత్రిక ఎన్నికలలో స్వతంత్రులుగా పోటీ చేయడానికి ఆ పదిమంది సిద్ధమయినట్లు తెలుస్తున్నది. మొన్న శుక్రవారంనాటి రాత్రి జలంధర్‌లో జరిగిన ఒక సమావేశంలో ఈ నిర్ణయాన్ని తీసుకున్నారు. ఈ సమావేశానికి హాజరైన 15 మంది కాంగ్రెస్ ప్రముఖులలో శ్రీ బల్వాంసింగ్ శ్రీ యూష్ శ్రీ సురుబంతసింగ్‌లున్నారు.

స్వరణ్ సింగ్ సభలో గలభా

హోషియార్‌పూర్, జనవరి 15—ఇక్కడ ఏర్పాటు చేయబడిన కాంగ్రెసు సన్నాహక ప్రచార సభలో రక్షణ మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ ప్రసంగిస్తున్న సమయంలో కాంగ్రెసు కార్యకర్తలకు, ప్రత్యేక పక్షాల కార్యకర్తలకు మధ్య తలెత్తిన వాగ్వివాదం పరాకాష్ఠగా పరిణమించినందున పోలీసుల సహాయంతో తోడ్పాటు చేసుకుని తప్పించారు.

హోషియార్‌పూర్ నియోజకవర్గంనుంచి లోక్‌సభకు పోటీ చేస్తున్న పంజాబ్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ రామ్ కిషన్ ప్రసంగించడానికి లేచినప్పుడు గందరగోళం ప్రారంభమయింది. స్వరణ్ సింగ్‌కు వ్యతిరేకంగాను, గోధనిషేధానికి అనుకూలంగాను నినాదాలు మ్రోగించారు. కాని చాకచక్యంతో పరిస్థితిని అదుపు చేయడంవల్ల కొట్లాట తప్పిపోయింది.

ఆ తర్వాత స్వరణ్‌సింగ్ మాట్లాడుతూ తమను పెనుగులాడి పోకుండా నినాదాలు చేసినవారు, దేశంలో మరే పార్టీ గాని కాంగ్రెసును లొంగించలేకున్న విషయాన్ని గుర్తించాలన్నారు.

గోసంరక్షణ ఉద్యమం ఎన్నికలు స్వతంత్రమని పంజాబ్, హర్యానాలలో గోధనం పూర్తిగా నిషేధించినందువల్ల ఇంకా నినాదాలు చేయడంలో అర్థంలేదని అన్నారు. ఇట్టి నినాదాల ద్వారా కొన్ని పార్టీలు స్వప్రయోజనాల సాధనను ప్రయత్నిస్తున్నాయన్నారు.

కాంగ్రెసు పార్టీకి బెంగుళూరు ప్రముఖుని రాజీనామా

బెంగుళూరు, జనవరి 15: బెంగుళూరుకు చెందిన ప్రముఖ కాంగ్రెస్ కార్యకర్త శ్రీ ఎస్. వి. కె. రాజన్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా యిచ్చారు.

భారత్‌కు మరో 17 లక్షల టన్నుల ఆహార ధాన్యాలు

జాన్సన్‌కు త్రిసభ్య సంఘం సిఫారసు

న్యూయార్క్, జనవరి 15—

ఇప్పటివరకే అనుమతించిన 90 000 టన్నుల ఆహార ధాన్యాలు కాక అదనంగా మరో 17 లక్షల టన్నుల గోధుమలను, ఇతర ఆహారపదార్థాలను భారత్‌కు సప్లయి చేయవలసిందిగా అమెరికన్ కాంగ్రెస్‌కు చెందిన త్రిసభ్య సంఘం అధ్యక్షుడు జాన్సన్‌కు సిఫారసు చేసింది.

ఈ త్రిసభ్య సంఘం ఇటీవలే భారతలో పర్యటించి వెళ్లింది. సంఘం చేసిన సిఫారసులను అంగీకరించినట్లయితే భారత ఆహార అవసరాలు ఏప్రిల్‌లో పూర్తిగాను, మే, జూన్‌లలో పాక్షికంగా తీరుతాయి.

ఈ సంఘం సిఫారసు ప్రభావం భారత దేశ ఎన్నికలపై సుదూరంగా ప్రభావం చూపుతుందని న్యూయార్క్ టైమ్స్ నేడు పేర్కొన్నది. అధ్యక్షుడు జాన్సన్ ఈ సిఫారసులపై ఎలాంటి చర్యను తీసుకోలేదు. ఉపమంత్రి శ్రీ రాస్టోవ్ భారత్ పర్యటించారు.

అమెరికా ఉపమంత్రి పయనం

వాషింగ్టన్, జనవరి 15: అమెరికా విదేశాంగశాఖ రాజకీయ వ్యవహారాల ఉపమంత్రి యూజినిరాస్టోవ్ ఎనిమిది ఆసియా, యూరోపియన్ దేశాలలో పర్యటించే నిమిత్తం నేడిక్కడ నుంచి బయలుదేరివెళ్లారు.

వర్తమాన దేశాలకు ఆహార రంగంలో సహాయాన్ని అందజేయటంలో అంతర్జాతీయ సహకారాన్ని పెంపొందించడం వీరి పర్యటన లక్ష్యం.

శ్రీ రాస్టోవ్ మొదట ఢిల్లీ వెళ్లి భారత నాయకులతో మూడు రోజులపాటు సంభాషణలు జరుపుతారని విదేశాంగశాఖ ప్రకటించింది. అనంతరం ఆయన టోక్యో, రోమ్, బాన్, పారిస్, హేగ్, బ్రస్సెల్స్, లండన్ నగరాలు సందర్శిస్తారు.

భారత్ ప్రస్తుతం ఎదుర్కొంటున్న ఆహార సమస్యల పరిష్కారానికి అంతర్జాతీయంగా సహాయం అందజేసే విషయమై పర్యటించే దేశాల ప్రభుత్వాలతో సంప్రతింపులు జరపవలసిందిగా అమెరికా ప్రభుత్వం శ్రీ రాస్టోవ్‌కు ఆదేశించింది.

స్వామీకరపాత్రజీ నిరాహార దీక్ష

న్యూఢిల్లీ, జనవరి 15—గోవధ నిషేధాన్ని కోరుతూ 12 రోజులపాటు నిరాహార దీక్షను జరుపుతానని స్వదేశీయ గోరక్షా సమితి అధ్యక్షుడు స్వామీ కరపాత్ర జీమహారాజ్ నేడు ప్రకటించారు.

రాంబాగ్‌లో కాల్పులు: ముగ్గురి మృతి

లక్నో, జనవరి 15: నైనిటాల్ జిల్లాలోని రామ్‌బాగ్‌వద్ద విస్న జరిగిన ఉత్తరాయణి పండుగ సందర్భంలో పెచ్చరిల్లిన జన సమూహం లాఠీ, దడుపు కాండకు పాల్పడగా పోలీసులు జరిపిన కాల్పులలో ముగ్గురు మరణించారు. మరి అయిదుగురు గాయపడ్డారు.

గాయపడినవారిలో ఒకరి పరిస్థితి ప్రమాదకరంగా ఉంది.

సంతలో ఒక చోట గుమిగూడిన జన సమూహం దుకాణాలు దోచడం, తగులబెట్టడం ప్రారంభించారని, పోలీసులు వెంటనే తోక్యం చేసుకుని కొంతమందిని అదుపులోకి తీసుకొన్నారని, కాని పరిస్థితి అదుపులోకి రావడంకన్న కాల్పులు జరిపారని నేడిక్కడకు చేరిన సమాచారం తెలుపుతున్నది.

ఈ వార్త తెలిసినవెంటనే నైనిటాల్ పోలీసు ఉన్నతాధికారులు హుటాహుటిగా రామ్‌బాగ్ వెళ్లారు.



తంతి తపాలా శాఖ ఉద్యోగుల సమాఖ్యలో చీలిక

విజయవాడ, జనవరి 15: అఖిలభారత జాతీయ తంతితపాలాశాఖ ఉద్యోగుల సమాఖ్య షెడ్యూల్డ్ జాతీయం., షెడ్యూల్డ్ తెగలవారికి ఉద్యోగ నియామకాలలో ప్రమోషన్ల విషయంలో రాజ్యాంగబద్ధమైన రక్షణలను నమ్ము చేయాలని నిర్ణయించడమే కారణంగా అంధ్రప్రదేశ్‌లోని తంతి తపాలాశాఖలోని షెడ్యూల్డ్ జాతుల, షెడ్యూల్డ్ తెగలవారి ఉద్యోగుల యూనియన్ రేపు ఒక ప్రత్యేక మహాసభ జరుపుకున్నారు.

విజయవాడలోని మహాత్మాగాంధీ పురంలోని ప్రాథమిక పాఠశాలలో రెండురోజులపాటు జరిగే యీ సమావేశాలు ప్రారంభమైన సభకు అఖిలభారత సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. ఎస్. కాబుల్ అధ్యక్షత వహించారు. శ్రీ టి. పద్మనాభం యీ మహాసభను ప్రారంభోత్సవం చేశారు.

ఆంధ్రప్రదేశ్ సంఘ నాయకులు శ్రీ పి. వెంకయ్య (నరసన్నపేట) జనరల్ 19 మంది నాయకులు అఖిలభారత షెడ్యూల్డ్ జాతుల షెడ్యూల్డ్ తెగల తంతితపాలాశాఖ ఉద్యోగుల సమాఖ్యకు అనుగుణంగా యీ సమాఖ్య ఏర్పాటు చేయబడినదని అఖిలభారత సమాఖ్య తరపున ఉద్యోగులందరికీ పదోన్నతులు చేయడం లేదు లేదా ఆలస్యం చేయడం లేదని ఆరోపణ చేయడం కాకుండా రాజ్యాంగంలో ప్రసాదించబడిన రక్షణలను కూడా కాలరాయడమే పరమ చేశారు.

ఆంధ్రప్రదేశ్ సంఘ నాయకులు శ్రీ పి. వెంకయ్య (నరసన్నపేట) జనరల్ 19 మంది నాయకులు అఖిలభారత షెడ్యూల్డ్ జాతుల షెడ్యూల్డ్ తెగల తంతితపాలాశాఖ ఉద్యోగుల సమాఖ్యకు అనుగుణంగా యీ సమాఖ్య ఏర్పాటు చేయబడినదని అఖిలభారత సమాఖ్య తరపున ఉద్యోగులందరికీ పదోన్నతులు చేయడం లేదు లేదా ఆలస్యం చేయడం కాకుండా రాజ్యాంగంలో ప్రసాదించబడిన రక్షణలను కూడా కాలరాయడమే పరమ చేశారు.

విశాల పెట్టుబడుల ప్రమాదం

కృష్ణమీనన్ హెచ్చరిక

బొంబాయి, జనవరి 14: ప్రస్తుతం పలువురాష్ట్రాలు అభివృద్ధి అవుతున్న ప్రాంతాలలో పెట్టుబడులు పెట్టడంద్వారా తలెత్తే సమస్యలు నెలకొని అవకాశం వున్నదని నేడిక్కడ ఒక సభలో మాట్లాడుతూ ఈశాన్య బొంబాయి పార్లమెంటరీ నియోజకవర్గంలో పోటీ చేస్తున్న శ్రీ వి. కె. కృష్ణమీనన్ అన్నారు.

కాంగ్రెస్ పట్టుభద్రతల సభలు ఏర్పాటు చేసిన సభలో 'దేశంలో సోషలిజం, విదేశాలలో కాంగ్రెస్' అనే అంశంపై శ్రీ మీనన్ మాట్లాడుతూ విదేశ పెట్టుబడులు ప్రమాదం వ్యాపారాన్ని కూడా ఎక్కువగా ఆధారపడేటట్లు చేస్తాయని అన్నారు. సహకారం చేసే దేశాలు ఆ సహకారం పుచ్చుకునే దేశాలపై ఆర్థిక, రాజకీయ ప్రభావంలో బోయ్యే చేసినట్లే అవకాశం ఉంటుందని ఆయన అన్నారు. ఇటువంటి పరిస్థితి ఏర్పడకుండా ఉండాలంటే ఆత్మగౌరవం చేసుకుని ఎవ్వరూ ప్రజలదేనని అన్నారు.

ఆర్థికాభివృద్ధిని ప్రస్తావించి, జాతీయ ఆదాయాన్ని పెంచాలని, ప్రజలను పేదరికంనుంచి బయటపడ్డానికి అన్నారు.

పాయిన్ బొంబాయి నియోజకవర్గంలో పోటీ చేస్తున్న బొంబాయి మైనారిటీ మాజీ న్యాయమూర్తి శ్రీ హెచ్. ఆర్. గోఖలే యీ సభకు అధ్యక్షత వహించారు.

—:o:—

న్యూఢిల్లీ, జనవరి 14: అమెరికా ఆర్థికంగా, రాజకీయంగా కొత్త ఒత్తిడికి గురి అయిన కారణంగా విదేశాలకు అందే కొన్ని సహాయం విషయంలో తగ్గుదలకు 'నిరాశజనకమే' అంటూ ఆదివారాలన్నట్లు పి. టి. ఐ. విలేకరి పేర్కొన్నారు.

కాంగ్రెస్ పట్టుభద్రతల సభల ఏర్పాటు చేసిన సభలో 'దేశంలో సోషలిజం, విదేశాలలో కాంగ్రెస్' అనే అంశంపై శ్రీ మీనన్ మాట్లాడుతూ విదేశ పెట్టుబడులు ప్రమాదం వ్యాపారాన్ని కూడా ఎక్కువగా ఆధారపడేటట్లు చేస్తాయని అన్నారు. సహకారం చేసే దేశాలు ఆ సహకారం పుచ్చుకునే దేశాలపై ఆర్థిక, రాజకీయ ప్రభావంలో బోయ్యే చేసినట్లే అవకాశం ఉంటుందని అయన అన్నారు. ఇటువంటి పరిస్థితి ఏర్పడకుండా ఉండాలంటే ఆత్మగౌరవం చేసుకుని ఎవ్వరూ ప్రజలదేనని అన్నారు.

పోలీస్ సిబ్బందిపై మూకల దాడి

7 గురికి గాయాలు: మొరాదాబాద్‌లో దుర్ఘటన

మొరాదాబాద్, జనవరి 15: మొన్న యిక్కడ జరిగిన ఈద్ ప్రార్థనలు అనంతరం ఒక గుంపు జరిపిన దాడిఫలితంగా, నగర కొత్వాల్, ఒక సబ్‌ఇన్‌స్పెక్టర్‌తోసహా ఏడుగురు పోలీసులు పి. ఎ. సి. సిబ్బంది గాయపడ్డారు.

దాడితో తలపగిలిన ఒక పి. ఎ. సి. హవల్దార్ పరిస్థితి తీవ్రంగా వున్నట్లు తెలుస్తున్నది.

అగుంపు ఒక పి. ఎ. సి. ట్రక్కుకు నిప్పు పెట్టి ఒక పోలీసు జీపును, రెండు వేరు కారును రాళ్లతో కొట్టి నష్టపరిచారు.

'తోకి' కోసం పోలీసు కుక్కలను కొట్టాలని కొడుతుండగా, పలు పోలీసు అధికారులు చెట్టుపడుగిరిగిపడి, పెద్దలు కలుగ చేసుకొని వారిని శాంతపరిచినందువల్ల తగాదా తాత్కాలికంగా సమసిపోయింది. ప్రార్థన ముగిసిన తరువాత ఎర్రగుంపు ఇదే విధంగా ప్రవర్తించి బిల్లా మేజిస్ట్రేటు శ్రీ కార్ చెప్పారు.

గుంపులో పోలీసు కుక్కలపైకి దాడి తలపడ్డారని, పోలీసులు, పి. ఎ. సి. సిబ్బంది వచ్చినప్పుడు వారిపై కూడా వారు దాడి చేశారని ఆయన అన్నారు.

తగాదాకు 'మతపరమైన' మైన కారణం ఏదీ లేదని శ్రీ కార్ చెప్పారు.

బిజోనిర్వాసితుల తరలింపు

న్యూఢిల్లీ, జనవరి 14: బిజోనిర్వాసితులలో 12700 మంది స్త్రీలు పురుషులు పిల్లలుసహా వారికై నిర్మాణమయిన కొత్త నివాసప్రాంతాలకు సురక్షితంగా తరలించబడ్డారని బిజోనుంచి పునరావాసశిబిరాల పర్యవేక్షణ ద్వారా తెలుస్తున్నది.

రాష్ట్రీయవైశ్య సభలు

శ్రీ కాకుళం, జనవరి 15: అఖిలాంధ్ర ఆర్యవైశ్య మహాసభలు ఈ నెల 21, 22, 23తేదీలలో ఇక్కడ జరుగనున్నాయని అఖిలాంధ్ర ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు శ్రీ కళుపరపు గుప్త తెలియజేస్తున్నారు.

చెవుడా లేక సరిగా వినపడదా?

* ఉచితముగా నిలవాలు వచ్చినవారికందరికీ ఇవ్వబడును.
* ఉచితముగా ఆడియోమీటర్ పరీక్షలు—కొనువారికి మాత్రం.
* శాస్త్రీయమైన సాధనములు వెంటనే స్థానములో తగినట్లు బిగింపబడును.
* పాత్ర శుభ్రపరచు సాధనము తగినదలకు తీసుకొనబడును.
* కంటికి కనుపడని సాధనములు గలవు. (చెవిపోగు కనుపడదు)

మా సంస్థవారుండు ఆడియో మీటరుతో మీ చెవులను పరీక్షించుటకు

ARPHI OTICON (ఆర్ఫీ ఆటికాన్) శ్రవణసాధనములలోని సరికొత్త నాదిలో మీకు తగినది ఇచ్చుటకై మీ ప్రాంతములకు వచ్చుచున్నారు.

మీ వుకాలుల సమీపించి నిలవాలు పొంది లాభపడండి.

స్థలం	అడ్రసు	తేదీ
కర్నూలు	శ్రీ వెంకటేశ్వర్లాడ్జి & హోటల్, పోస్ట్, కర్నూలు.	జనవరి 17, 18, 19 తేదీలు
హైద్రాబాదు	నియో సైనికో

గంటల పంచాంగం

శ్రీ పరాభవనామ సం. పుష్యమాస శు. షష్ఠి 1967 సం. జనవరి 17 : మంగళవారం, సంగ: షష్ఠి : వ 9.14 ఉ. భా. వ. 12.44, వర్జ్యం రా. 2.16. దు. 4.4 వరకు.

1967 సం. జనవరి 18 బుధవారం, బుధ : నక్షత్రం : వ. 11.55, రేవతి. వ. 3.49, వర్జ్యం: లేదు.

ఆంధ్రపత్రిక

ఆరులేయని యొవరించిన
పరవర యుప్రియము తన మనంబువకగు దా
రులకు నవి సేయుకునికి
నరాయదము పరమ ధర్మ వధముల కెల్లన్.
(సుభాషితము)

శ్రీ పరాభవనామ సం. పుష్యమాస శు. షష్ఠి
మంగళవారం

అస్సాంలో ఇంకో పద్ధతి

వంజాబు వ్యవహారాన్ని ఒక పద్ధతిలో పరిష్కారం చేసి అస్సాం వ్యవహారాన్ని ఇంకో పద్ధతిలో పరిష్కరించడానికి ప్రభుత్వం పూనుకొన్నది ఈ అస్సాం వ్యవహారంలో కొండజాతుల సమ్యు కూడా ఇమిడి ఉన్నది వారిలో కొందరుతాము వుంటున్న ప్రాంతాలను ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటు చేయాలని కోరుతూ వచ్చారు. అస్సాం మైదానపు ప్రజలకు ఇది ఇష్టంలేదు అందువల్ల ఇప్పుడు ఇట్లా రెండు దాలుగా వున్న ఈ సమ్యను ఫెడరల్ వ్యవస్థలో పెట్టి పరిష్కరించాలని కేంద్రం నిశ్చయించింది

ఈ నిర్ణయం యొక్క పూర్తి వివరాలు ఏమో ఇంకా తేలలేదు ఇంతవరకు తేలిన అంశాలు ఇవి: (1 అస్సాంను ప్రాంతీయ ఫెడరేషన్‌గా ఏర్పాటు చేస్తారు (2 ఇందులో కొండప్రాంతపు జిల్లాలు ఒక "యూనిట్"గాను, బ్రహ్మపుత్ర మైదానం ఇంకో "యూనిట్"గాను ఉంటాయి (3 ఈ ప్రాంతీయ ఫెడరేషన్ స్వరూపము పద్ధతులు. ఈ పథకం యొక్క ఇతరవివరాలు రెండు నెలల లోగా ఒక సంఘం తయారు చేస్తుంది (4) ఇప్పుడు ప్రకటించిన పథకాన్ని అనుసరించి లతిముఖ్యమైన సమస్యలు ప్రాంతీయ ఫెడరేషన్ పరంగా ఉంచుతారు మిగిలిన అన్ని విషయాలు ఈ ఏర్పడనున్న "యూనిట్ల" పరంగా ఉంటాయి 5, ఏ యూనిట్‌కు ఆ యూనిట్‌కు శాసనసభ, మంత్రి మండలి ఉంటాయి

కాలక్రమంలో అంగా ఈ ప్రాంతీయ ఫెడరేషన్‌గా ఏని చెయ్యడం మొదలు పెట్టిన తర్వాత నాగాలాండు, నీఫా, మణిపూర్, త్రిపుర మొదలైన ప్రాంతాలను గూడా ఈ ఫెడరేషన్ క్రిందకు తీసుకురావాలన్న ఉద్దేశ్యం కూడా ఒకటి ఉన్నట్లు తోస్తున్నది

ఇటువంటి పెద్ద ఎత్తుమార్పులతో కూడిన నిర్ణయాలను ఇప్పుడు పార్లమెంటు లేని సమయంలో ప్రభుత్వం చేయవచ్చునా అన్న సమస్య ఎట్లా గూడింది అయితే ఈ పథకం క్రింద జరిగే నిర్ణయాలు మొదలైనవి ఎన్నికలు పూర్తి అయ్యేదాక ఎట్లాగూ అమలులోనికి రావుకనుకను ఎన్నికలు అయిన అనంతరం ఏర్పడే కొత్త పార్లమెంటు వీటినిఎట్లాగూ దర్శించవలసి ఉంటుంది గనుకను, ఈ నిర్ణయాన్ని పెద్దగా విమర్శించవలసిన అవసరం లేదని వాదించవచ్చు కాని ఇప్పుడు ఈరకమైన ముఖ్య నిర్ణయం చేయడంవలన ముందుగూడా పార్లమెంటు లేని సమయాలలో ఇటువంటి నిర్ణయాలు జరగడానికి ఇందు వలన ఆస్కారం ఏర్పడుతున్నది. ఈ విషయాన్ని ప్రభుత్వం గమనించలేదని అనలేము

అంతేగాక, ఈ ఏర్పాట్లను అమలు జరపడానికి రాజ్యాంగాన్ని సవరించవలసి ఉంటుంది అందుకోసంకూడా ఈ ఏర్పాటు అమలులోనికి వచ్చేందుకు కొంతకాలం పడుతుంది అయినా ఇప్పుడు జరిపిన ఈ ఏర్పాటు అందరినీ సంతృప్తి పరుస్తుంది అనలేము ఈ వ్యవహారంలో ప్రమేయం ఉన్న అందరూ సర్దుకుపోతే తప్ప ఇప్పుడు అనుకొన్న పద్ధతి ముందు ముందు చిక్కులకు దారి తీయవచ్చు. ఒక్క పంజాబు వ్యవహారమే గాక, రాష్ట్రపునర్విభజన వ్యవహారం అంతాకూడా ఇందుకు ఉదాహరణమే అప్పుడు తల ఎత్తిన సమస్యలే ఇంతవరకు ఇంకా పరిష్కారం కాలేదు. పైగా ఇప్పుడు ఈ పథకంక్రింద వివరాలుకూడా ఇంకా తేలలేదు అని తేలే సందర్భంలో ఏరకం పేచీలు వస్తాయో తెలియదు కాని, అస్సాంలో ఇటు మైదానము, అటు కొండప్రాంతాలు వేరు వేరు కాకుండా చూడడానికి ఈ సమీక్ష పద్ధతి మంచి ప్రాతిపదిక అనే చెప్పవలసి ఉంటుంది

ఇంతకీ అస్సాం కొండజాతులలో వేరువేరు తెగలున్నాయి ఈ తెగలలో కూడా ముఠాలు ఉన్నాయి నిజానికి కొండజాతులు ప్రాంతం తీసుకుచూస్తే,అక్కడి అతివాదులు విద్రోహ దర్యలకు తెలపడిన నానా ఘోరాలు చేసున్నారు తిక్కలకి కొండజాతులప్రజలో కూడా ప్రత్యేక రాష్ట్రవాంఛ తీవ్రంగా ఉంది ఇటీవలికి ఆ కొండజాతులలోని కాంగ్రెసువాదులు కూడా ప్రత్యేక రాష్ట్రవాంఛనే వ్యక్తంచేస్తూ వచ్చారు కొండజాతి జనంలో ఆ ప్రత్యేక రాష్ట్ర సిద్ధాంతాన్ని గురించి ప్రచారం చేస్తూ వచ్చారు ఇప్పుడు ఫిల్లీలో జరిగిన ఈ నిర్ణయాలను వారు ఆ ప్రజలు చేత ఒప్పించి అస్సాం యొక్క ఐకమత్యం భంగం వాటిల్లకుండా చూడగలగడం మీద ఈ పథకం భవిష్యత్తేగాక, దాదాపు దేశం భవిష్యత్తే ఆధారపడి ఉంది

ఇప్పుడు ఒకచోట ఇటువంటి ఏర్పాటును అంగీకరించినప్పుడు దేశంలో తిక్కి నచోట ఈ పథకంయొక్క ప్రభావం ఉండదని వాదించి లాభం లేదు ఇప్పుడు ఒక రాష్ట్రంలోమాత్రం చేయబడిన ఇట్టి ఏర్పాటును దేశంలో కూడా అనువర్తింపచేస్తే బాగుంటుంది అనేవాళ్లు తక్కువగా ఏమి ఉండరు ఒక దక్షిణరాష్ట్రంలో ఇటువంటి ఆలోచనలు ఏ విధంగా ఇదివరకే బయలు దేరిఉన్నాయంగతని ఇక్కడి విస్మరించకూడదు అందువల్ల, దేశంలో ఒక ప్రాంతంలో ఏర్పడిన ఒకానొక క్లిష్టస్థితిని తట్టుకోడానికి ఒక విధమైన ఆలోచన ఒక విధమైన నిర్ణయం చేసినప్పుడు అందువల్ల దేశం యొక్క మొత్తం ఐక్యత ఎడబిలోకుండా మామూలు వలసిన బాధ్యత కేంద్ర ప్రభుత్వం మీదనే గాక, ఇటువంటి ఏర్పాటును చేయవలసిన అవశ్యకతను దేశంలో కూడా అనువర్తింపచేస్తే బాగుంటుంది అనేవాళ్లు కల్పన చేసిన వారిపై కూడా ఉంది అందుచే అస్సాం మైదానపు ప్రజలు ఏమి, అస్సాం కొండప్రాంతాల ప్రజలు ఏమి ఈ జరిగిన నిర్ణయం విషయంపై తెగాదాలు తేల్చుకోనక ప్రత్యేక రాష్ట్ర వాంఛలను వెలయించక దేశం యొక్క పరిస్థితి నిదృష్టలో పెట్టుకొని వ్యవహరించవలసి ఉంటుంది

సింహావలోకనం:

మద్రాసు రాష్ట్రంలో శ్రీమతి గాంధి పర్యటన

అధికారంలోవున్న కాంగ్రెస్‌పక్షంలో, ఆ అధికారాన్ని త్రిప్పేత్రాళ్లు ఎవరిచేతుల్లో వున్నప్పటికి, ప్రజలలో తమ ప్రాబల్యంమాత్రం "ఎటువంటి పోటీనాని తావులేనిది" అని శ్రీమతిగాంధి అనడం అసాధారణంగానేగాక, ఆశ్చర్యకరంగాను, మరీతంగాను కన్పిస్తుంది. ఇందులో పరిహాసంగా కన్పించే విషయం ఏమిటంటే, ఆమె తమ్ము తాను స్వయంగా పాగడుకొనడం, ఏమైనా ఆమె యీ ప్రకటన దేశంలో మొదటిరకం వివాదాన్ని లేవదీసింది అంటే, అందులో మాత్రం ఆశ్చర్యం ఏమీ లేదు.

శ్రీమతిగాంధి చేసిన యీ ప్రకటన అనుకున్నదానికంటే అధికంగా కాంగ్రెస్ అగ్రనాయకుల విమర్శను గురిఅవుతున్నది. పైకి ఇది అట్లా అనిపించకపోవచ్చు, కనిపించకపోవచ్చు. కాని అనుగుతున్నదిమాత్రం అదే.

శ్రీమతిగాంధికి ఇప్పుడు కాంగ్రెస్ అధ్యక్షునితోగాని, కాంగ్రెస్‌లోని కొందరుంటి పెద్దలతోగాని గొప్పగా పడుతున్నట్లు చెప్పనక్కరలేదు. అటువంటి పరిస్థితిలో ఆమె ఇప్పుడు యీ ప్రకటన చేశారు, దానితో తనదా ఒకటి బయలుదేరడం కన్పిస్తూనే వున్నాయి. మరి యీ తగాదా ఇంతటితోగాని, ఇప్పుడుగాని ఆగేట్లులేదు. ఎన్నికలు పూర్తిఅయ్యేదాకా సాగుతూవుండే అట్టగాలు గోచరిస్తున్నాయి. ఎందుచేతనంటే, కాంగ్రెస్‌లో పై అంతస్థులోనడుస్తున్న యీ తగాదాకు, ఎన్నికల అనంతరం కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ నాయకత్వం సమస్యకు సన్నిహితమైన సంబంధం వుంది.

పోతే కాంగ్రెస్ పార్టీలోనే, నాయకత్వం కోసం అయిన యీ పోటీలో జనాదరణాన్ని గురించి ప్రధానమంత్రి స్వయంగా తమ గురించి తాను చెప్పుకుంటున్నదానియొక్క, ఆమెనుగూర్చి ఇతరులు చెబుతున్నదానియొక్క ప్రభావం ఎట్లా పనిచేసేది ఇప్పుడు చెప్పడం కష్టం. అయితే ప్రధానమంత్రిహోదా మద్రాసు రాష్ట్రంలో సూదురోజులపాటు చేసుకూడా పుడి ఆ ప్రజలలో ఆమెయొక్క ఆకర్షణశక్తి యొక్క ప్రభావాన్ని చూచినవాడవడ చేత ప్రజలలో ఆమెకువున్న సన్నసమగూర్చి కొంత వరకు చెప్పడం వాకు పాధ్యం అనుకుంటున్నాను. మరి మద్రాసురాష్ట్రం ఆమెకు వివిధంగాను సన్నిహితమైనరాష్ట్రంకాదు. అందువల్ల ఆ రాష్ట్రంలో నేను చూచింది ఇట్లాఅన్నప్పుడు ఇతర రాష్ట్రాలలో ఇది ఇంతకన్నా అధికంగా వుండవచ్చునని నేనుగా చెప్పవలసినదేమీలేదు.

ఇప్పుడు మద్రాసురాష్ట్రం విషయం— ఆ రాష్ట్రంలో శ్రీమతిగాంధికి జరిగిన స్వాగత సత్కారాలు ఎటువంటివి ? ప్రజలు ఆమె యందు ఎటువంటి ఆదరాభిమానాలను ప్రదర్శించారు ? ప్రకటన చారు ? ఆమె మాట్లాడిన సభలకు జనం ఎట్లా వచ్చారు ? ఎటువంటి ఉత్సాహాన్ని చూపించారు ? దానికి తకు సంగం ఎటువంటి అర్థం చెప్పుకోవాలి ?

•

ఇప్పుడు ఏవిధంగా చూచినా శ్రీమతి ఇందిరాగాంధి మద్రాసు రాష్ట్ర పర్యటనం గొప్పవిజయంగా చెప్పుకోవలసిన్నిస్థితి వుంది. ఏ నాయకుడు ఎన్నడు నాసరే గర్వపడవలసిన స్థితి అది. ఈ స్థితిగలదు పాగిచిన పర్యటన మొత్తం అంతకు అనుపర్తిస్తుంది. మద్రాసు నగరంలో ఆమెకు లభించిన స్వాగతసత్కారాలు ప్రశస్తంగావున్నా అనుమాత్రం పల్లపల్లగా వచ్చారు. భారత ప్రధాని అయిన అనంతరం ఆమె మొదటిసారి మద్రాసునగరానికి వచ్చినప్పుడు లభించిన స్వాగతసత్కారాలతో అది లభిమానాలతో పోల్చి చూస్తే ఇప్పటి యీ స్వాగతాదికాలో ఆ పూర్వపు ఉత్సాహము, దీప్తి కన్పించవు. మద్రాసునగరం నుంచి మద్రాసు మాపెళుర్తి కర్మాగార వ్యవస్థకు ఆమె వెళ్లినప్పుడుగాని, లేక ఆమె ఆ నగరంలో బహిరంగసభలో మాట్లాడిన సందర్భంలో గాని జనం దాగావున్నా, చెప్పుకోతగినంతగా లేరు. ఆంతకుముందు మద్రాసునగరంలో డి. ఎం. కే. సభలకు జరిగాయి. ఆ సభలకు వచ్చిన జనంతో, ఈ జనాన్ని పోల్చడానికి కూడా లేదు.

అయితే ప్రధానమంత్రి మద్రాసునగరం నుంచి కోయంబత్తూరుకు, పూటీకి, మరురకు, తిరుచ్చికి, తంజావూరుకు వెళ్లిన సందర్భంలో ఆమెకు లభించిన స్వాగతసత్కారాలు ముద్రంగా వున్నా అనుమాత్రం పల్లపల్లగా వచ్చారు. పూటీకి శ్రీమతిగాంధి పౌరిఫార్టర్‌మీద ప్రయాణం చేసినప్పుడు, అప్పట పర్వతాలన్నీ జన సందోహంతోనిండి, ఏక్కడిక్కడ్లనట్లు కన్పించాయి. కాని మధురలో ఆమెను చూడ్డానికి వచ్చిన జనానికి అంతు లేదు. అది జనసముద్రమే. మధుర జనాభా 5 లక్షల పైచిలుకు వుంటుంది. ఆ జనాభాలో సగంమందికిపైగా ఆ రోజున శ్రీమతిగాంధికి స్వాగతం ఇవ్వడానికి ఆమెను సందర్శించడానికి ముందుకు వచ్చినట్లు అనిపించింది. ఆప్రక్క గ్రామాలనుంచికూడా జనంవచ్చి వుంటారు. ఆ తర్వాత శ్రీమతిగాంధి మధురమీనాక్షిని దర్శించడానికి వెళ్లినప్పుడు కూడా ఆ జనం అట్లానే వున్నారు. ఆరోజున జరిగిన బహిరంగసభలో శ్రీ కామరాజ అన్నారు: "మధుర శ్రీమతిగాంధి మధురాణిని గౌరవించింది. గౌరవించింది."

తిరుచ్చి నుంచి తంజావూరుకు 34 మైళ్ల దూరం ఉంది. తమిళదేశపు జమీంద ప్రాంతంలో ఆమె ఎక్కువ ప్రయాణంచేసింది ఇప్పటి. పిపారులో యు.పి. లో అవాపృష్టిపలన నష్టపడిన ప్రాంతాలను చూచి చిన ఆ కళ్లలో, వర్షపు చేలలో కళకళలాడుతున్న ఈ ప్రాంతాన్ని, ఈ దేశాన్ని చూచే వేళకు ఆమెకు ఎంతో ఆనందం కలిగి ఉంటుంది. నాకు విలంగా సంతోషం కల్గింది.

దారిపొడుగునా జనం, స్త్రీపురుష పిల్లలు, ఆయుజయధ్వానాలు, దారి పొడుగునా పంగళగాన లాగాతయాత్రాప్రాయింది. ఇదీ ఆమెకు ఆనందాన్ని కల్గించి ఉంటుంది. ఇట్లా ఆమె తిరుచ్చి చేరే వేళకు ఎండ మండిపోతోంది. కాని జనం దోహం తగ్గలేదు. ఆ ఎండను ఆమె దర్శనంకోసం వచ్చిన జనం ఎతుమాత్రం ఖాతరుచేయలేదు అట్లాగే విల్చి ఉన్నారు.

•

ఇప్పుడు మద్రాసు పర్యటనలో శ్రీమతి గాంధి నివాసం దర్శించిన ఈ అశేష జనంలో పాలుపున్న, అవళంగా కాంగ్రెసుకు వోట చేసేస్తారని ఇప్పుడు అర్థం చెప్పుకోకూడదు అయితే వారిలో కాంగ్రెసుకు వోటుచేసే జనం లేరనిమాదా అనలేము. పైగా ఈ వచ్చిన జనంలో ప్రతిపోటా అధిక భాగం బాలబాలికలు అయుండటంవాడా గమనించగలసిన విషయమే. మరి వారికి వోటుచేసే హక్కులేదు. ఇక్కడ ఇప్పుడు ఇవ చెప్పుకోవలసిన విషయం ఏమిటి ? ఆ జనం అట్లా వచ్చి, ఆమె దర్శనంకోసం, ఆ విధంగా ఎండను కూడా పాటించకుండా, అట్లా ఎందుకు నిలిచి క్షీణిస్తూ కూర్చున్నారు ? మరి ఇంకో కాంగ్రెస్ నాయకుడు ఎవరువచ్చినా, ఆ జనం అట్లానే చేస్తారా?

ఇందులో రెండో ప్రశ్నకు ముందు సమాధానం అన్వేషిద్దాము. ఒక్క కామరాజను మినహాయిస్తే మరిటి ఇతర కాంగ్రెసు నాయకుడికి, ఇప్పుడు శ్రీమతి ఇందిరాగాంధిని చూడ్డానికి వచ్చినంత జనంరారు. మద్రాసు రాష్ట్రం ప్రజలుపైన కామరాజుకు మంచి పట్టువుంది. అందులో జనసమావేశం ఏమీలేదు. మరి కామరాజే, దేశంలో ఇంకో రాష్ట్రంలో పర్యటిస్తూ, ఉన్నప్పుడు, ఇతనుండి జనం వస్తారా అంటే, అది అనుమానాస్పదమే! ముఖ్యంగా ఆయన రాష్ట్రానికి దూరంగా రాష్ట్రంలో అనుకు రాకపోవచ్చు. మద్రాసు రాష్ట్రంలో శ్రీ కామరాజ స్థానం ఎటువంటిదో, మహారాష్ట్రంలో శ్రీ చవాన్ స్థానం అటువంటిది. మద్రాసు రాష్ట్రంలో కామరాజ వలుకుబడికంటేనే, మహారాష్ట్రంలో చవాన్‌కుకూడా ఉంది. మరి ఇలు మద్రాసులో, ఆటు మహారాష్ట్రంలోనుకూడా విశేషంగా జనాన్ని ఆకర్షించగలిగిన శక్తి శ్రీమతి గాంధికి ఒక్కరికే ఉంది. ఇతర రాష్ట్రాలలో కూడా ఇంతే.

దేశం అంతటా జనం ఆమెను చూడ్డానికి దర్శించడానికి స్వాగతం ఇవ్వడానికి ఇట్లావస్తూ ఉండడానికి ఏ ఒక్క కారణమో చెప్పే సర్దుకుందామంటే, వీలు కన్పించదు. అనేక కారణాలు కలిసి ఇన్నుటనినేస్తూ ఉండాలి. శ్రీమతి గాంధి ప్రధానమంత్రి అయిన్నుండటం ఒక విషయం. ప్రజలుకు ఆమెయందు, ఆదరాభిమానాలు అధికంగా ఉండడానికి ఇది ఒక కారణంగా మనం చెప్పుకోవచ్చు. అయితే ఇది అసలు కారణాలలో ఒక్కటి మాత్రమే.

మధురలో ఒక యువకుడు తనసంతోషం ఒక్కమాట చెప్పాడు. ప్రధానమంత్రి గనుక శ్రీమతి ఇందిరాగాంధిగాక, మరి ఇంకో మనిషి అయివుంటే తానుగాని, తన మిత్రులు గాని ఇట్లా రోడ్డుమీదకు వచ్చి నిలబడేవాళ్లమే కాదు అన్నాడు. శ్రీమతి ఇందిరాగాంధియే గనుక ప్రధానమంత్రికాక, ఇంకా సమాచారశాఖ మంత్రియో అయివుంటే, అప్పుడుకూడా ఆమెను చూడడానికి ఇంతమంది జనం వచ్చి ఉండేవారుకారని ఆ కుర్రవాడు అంగీకరించాడు. ఆమె స్త్రీ కావడము, అందులోను సౌందర్యవతియైన స్త్రీ కావడమూ ఆమె యొక్క ఈ జనాకర్షణశక్తికి కలిసివచ్చాయి. ఆమెను దర్శించడానికి వచ్చిన జనంలో స్త్రీల పాలు ఎక్కువ. వారిని కాంగ్రెసు ప్రక్కకు త్రిప్పుకోవడానికి చేసిన ప్రయత్నాలుకూడా అనుమానంగానే ఉంది. ఈ అన్నింటికి తోడు శ్రీ నెహ్రూ కుటుంబం, ఆ కుటుంబం వారసత్వం ఉన్నాయి. వాని ఈ దేశంలో తగ్గించి చూడడానికి లేదు.

•

శ్రీమతిగాంధి మద్రాసు పర్యటనాన్ని గురించి ఇంకోమాట కూడా చెప్పాలి. శ్రీ కామరాజుకు, ఆమెకు పడటంలేదని పార్టీలో బాగా ప్రచారంలోనికి వచ్చివున్నాయి. అందునా జనం ఆమెపట్ల ఆదరం చూపడంలో తక్కువ చేసింది లేదు. అభిమానాన్ని ప్రదర్శించడంలో వెనక్కు తీసిందిలేదు. ఈ విషయంపై మద్రాసులో కొందరు చర్చించారు. కొన్నిసందర్భాలలో ఆంధ్ర కూడా వ్యక్తం చేయబడుతూ వచ్చింది. కాని ఈ కారణాన్ని పురస్కరించుకొని ప్రధాన మంత్రిపట్ల ఎవ్వరూ నిరసనను ప్రదర్శించిన లక్షణం, ఉదాసీనంగావున్నట్లుకూడ కన్పించలేదు. లోపల ఏమివున్నదీ చెప్పలేము. పైకి అటువంటిదేమీ ద్యోతకం కాలేదు. కాని ఒకవేళ, దురదృష్టవశాత్తు, ఈ ఇద్దరి తగాదాపెద్దదై ఎవరిదారి వారిదైపోతే, అప్పుడు మద్రాసు రాష్ట్రం కామరాజవైపే వుంటుంది.అందులో అనుమానం ఏమీలేదు. అటువంటి పరిస్థితి ఈ ఇద్దరు నాయకుల మధ్య ఏర్పడరనే అనుకుందాము.

మద్రాసు విశ్వవిద్యాలయం విద్యార్థుల మహాసభలో శ్రీమతిగాంధి చేసివున్న ప్రసంగం కూడా గొప్పగావుంది. దాన్ని గురించి కూడా ఇక్కడ చెప్పుకోవలసివుంది. ఈ సభలో కొందరు కొంత అల్లరి తలపెట్టారు. ఆమె మద్రాసు పర్యటనలో ఇటువంటిది జరగడానికి మొదటిసారి, చివరిసారి కూడా ఇదే. శ్రీమతిగాంధి ఈ సభకు ఇంకా వస్తారనేమోనని గూడా అచ్చట విద్యార్థివర్గంలో కొంత ఆలజడి జరుగుతూనేవుంది. ప్రారంభ ప్రసంగాలు అయిపూర్తి అయిన అనంతరం శ్రీమతిగాంధి మాట్లాడ్డానికి ఉపక్రమించారు. వెంటనే సభలోంచి "హిందీ నశించాలి" అంటూ నినాదాలు లేచాయి. శ్రీమతిగాంధి ఈ సందర్భంలో చాలా చాకచక్యంతో వ్యవహరించారు. ఆ కన్పించిన విరవ ఆ నాన్ని మార్చివేయగల్గారు. అల్లరి చేద్దామని పట్టుదలతో వచ్చికూర్చున్నవారి మన్నన పొందించగల్గారు.

శ్రీమతిగాంధి దీన్ని ఎట్లా పరిష్కరించారు అంటారు! ఆమె ఇచ్చట పాండిత్యప్రదర్శనం చేయలేదు. పొత్తని మాటలు మాట్లాడారు. తనలో, తనమాటల్లోవున్న నిజాయితీ, అచ్చట వారికి అందరికీ అర్థం అయ్యేవిధంగా ఆమె వ్యవహరించారు. ప్రభుత్వం ఎవరిదైనాగాని ఒక భాషను బలవంతంగా రుద్ది విధించడం, అదేవిధంగా ఒకరు ఒక భాషను అణిచివేస్తామను అంటే, దానిని అట్లా అణిచివేయనీయడం అన్నారు.

శ్రీమతిగాంధి పెద్ద వాగ్మి ఏమీకాదు. పైగా బహిరంగసభలలో ఆమెకు ఎప్పుడూ ఒక ప్రతిబంధకం తటస్థం అవుతూవుంటుంది. ఆమెతండ్రి, శ్రీ నెహ్రూ వున్నారంటే, ఆయన కంటం పెట్టుకోవాలంటే అప్పుగ్రుడ్డిపట్టు పరిపాటిగుంది. శ్రీమతిగాంధి విషయం అంతా ఇందుకు విపరీతం. శ్రీ నెహ్రూ ఆ అదృష్టం శ్రీమతిగా నికి సంక్రమించ లేదు. కానిఆయన చూపించే ఉత్సాహం, సభను రంజింపజేసేశక్తి అటువంటివన్నీ తండ్రినుండి కుమార్తెకు వచ్చాయి. ఆ కుమార్తెకు ఆ శక్తులను అభివృద్ధిచేసి వినియోగించుకొనడం కూడా తెలుసు. శ్రీ నెహ్రూ ఉపన్యాసం అయిపోయిన తర్వాత జనాన్ని, తరతో కూడా "జిందాబాద్" అనుచునేవారు. శ్రీమతిగాంధి ఆ పద్ధతిని పరిహరించుకుంటూ కొనసాగిస్తున్నారు. అటువంటి ప్రతి ఒక్క సందర్భంలోను శ్రీమతిగాంధి జనాన్ని ఇంకా ఎక్కువగా మాపారు చేస్తారు. మాపారుచేస్తూ, దేశం బాగుతను గురించి, ఐకమత్యం అవశ్యకతను గురించి ఉద్బోధిస్తారు.

• • •

పుచ్చాయిపు : శ్రీమతిగాంధి ఉదక మండలంలో "హి రూపాన్ పోటో ఫిలిమ్స్ లిమిటెడ్"కు ప్రారంభోత్సవం జరిపారు. ఇది ప్రభుత్వరంగం పరిశ్రమ. ఈ పరిశ్రమకు బాండ్ పేరు "ఇందు" అని శ్రీమతిగాంధి ప్రధాన మంత్రి కాకముందే తాను ఈ బ్రాండ్‌కు పేరు నిర్ణయించామని ప్రెజెక్టు అధికారులు గట్టిగా చెబుతున్నారు.

("స్టేట్స్‌మన్" విజ్ఞప్తితో)

లేఖలు

టైపు రైటింగ్ లోయర్‌గ్రేడ్ పరీక్షలు

అయ్యా,

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమువారు యీ సంవత్సరములో జరుగు (1966 సి) పరీక్షలనుండి మెకానిజం పరీక్ష తీసివేయు చున్నట్లు పాఠశాలల విద్యాశాఖ డైరెక్టరు ప్రకటించారు . ప్రేమ్ చూడు, నాలుగు సంవత్సరములు లోపు తెలంగాణా ప్రాంతములో జరుగు టైపురైటింగు పరీక్షలో బ్యాక్‌స్పేసు కీపరు తప్పితే మెకానిజం గాని, సెకండు కీపరు పరీక్ష గాని లేదు. ఆంధ్ర ప్రాంతంలో తప్పుడి మద్రాసు రాష్ట్రంలో ఉన్నట్టుగా కూడా సెకండు కీపరు పరీక్షలు ఉన్నవి. ఇటీవల రెండు ఇంజనీరింగు కాలేజీల రెక్టర్లు బోర్డు వారు తెలంగాణా ఆంధ్రప్రాంతము అంటకి ఒకే పాట్యపుస్తకాలు అమలు జరపి సెకండు కీపరు, ప్రాక్టికల్సు కూడా తెలంగాణా ప్రాంతానికి కూడా నిర్వహించేవారు. కాని ఆంధ్ర ప్రాంతములో ఇన్‌స్టిట్యూట్సు వారి నిబంధనలు పూర్తిగా దిగజారి పోవుట అట్టిస్థితిలో ఉంది.

లోగడ ప్రభుత్వమువారు ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్ష తప్పిన విద్యార్థులు పరీక్షలకు హాజరు కారాదు అనే నియమమును పెట్టి విద్యార్థుల స్టాండర్డు పోవుతున్నదని మిషతో ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్ష తప్పిన వారికి పరీక్షకు పిలుపు లేఖలు తీసివేసారు. కాని మన ఏపిలోనున్నట్లులో ఉన్న మద్రాసు రాష్ట్రములో ఎస్. ఎస్. ఎల్. సి. తప్పిన వారు కూడా యీ రోజున హాజరవుతానే వున్నారు దీనివల్ల టైపురైటింగు ఇన్‌స్టిట్యూట్సు ఆదాయానికి, అటుపై విద్యార్థులకు కూడా హాని కలిగింది.

ప్రభుత్వమువారు స్టాండర్డు పెంచుటంకోసమని చెప్పుకుంటూ రెండవ పేపరులో ప్రిన్సిపుల్ టైపురైటింగు పేపరు తీసి ఆ స్థానములో ప్రెంచెడ్ పేపర్లు ఇస్తున్నారు. యీ పరీక్షలో ప్యాసయిన విద్యార్థులకు పని అడుగుదారు కూడా ప్రెంచెడ్ స్టేటుమెంట్లు ఇస్తారా? అనేదు లోకి వచ్చి వారు ఎలా పని చేయగలుగుతారు.? యిదేనా గవర్నమెంటువారి స్టాండర్డుల్లో స్టాండర్డు పెంచే తీరు. ప్రిన్సిపుల్ పేపరు మరియ్యేడ్డుగాను విడి ప్రాంతాలలో ఉన్న ప్రిన్సిపుల్ తెలుసుకొని టైపు చేయుటకు కదా. గాని ప్రిన్సిపుల్ పేపరు యుద్ధరీతిగానే ఉంచి నేడు ఉన్న ప్రమాణాలను యుద్ధరీతిగా కొనసాగించాలి.

ఎస్. ఎస్. ఎల్. సి. తప్పినవారు పరీక్షలకు కూర్చునే అవకాశము లేక పోవుటవల్ల అనేక కష్టనష్టములకోర్చి చదువుకున్నవారు ఇన్‌స్టిట్యూట్ యజమానులకు మెకానిజం పరీక్షలు తీసివేయుటవల్ల అనేక ఆర్థిక అవస్థలకు గురి కావలసి యున్నారు.

లోయర్‌గ్రేడ్ పరీక్ష మెకానిజం పరీక్షలో ప్యాసు అయి హయ్యర్ గ్రేడు పరీక్షలు ఫలితములను పరిశీలించినట్లయితే మనాటికి 20 మంది లోపు విద్యార్థులు ప్యాసవుతున్నారు.

పాంతేరక విద్యాశాఖ డైరెక్టరు కూడా మెకానిజం పరీక్ష అవసరమే కాని పరీక్ష మాత్రం ఉండదు. అటులో చాలా పొస్టు పుదం ఇమిడి ఉంది. ప్రాక్టికల్ పరీక్షలు అంటేనే విద్యార్థులు చేసే పరీక్ష అవగా యీ రోజే వచ్చే విద్యార్థులు చాలామంది వున్నారు. అలాంటప్పుడు ప్రాక్టికల్సు లేనే పరిక ప్రాక్టికల్సు చెప్పే ఇన్‌స్టిట్యూట్ ఉండదు. చెప్పించుకునే విద్యార్థి ఉండదు.

ప్రాక్టికల్సు యొక్క ముఖ్య ఉద్దేశ్యం మిషన్ ఆపరేయిటింగు ఏ కారణం చేత ఆగిపోయిందో, ఏ పొట్ట పని చేయకపోవటం వల్ల ఆగిపోయిందో తెలుసుకొని మెకానిక్ రిపేర్లయితే తానే చేసికొని తనకు మించిన పనుతే మెకానిక్‌కు ఆ పొట్ట పేరు చెప్పి మెకానిక్‌కు కబురు చేసి రిపేరు చేయించటమే దీని ముఖ్య ఉద్దేశ్యం. లోయర్‌గ్రేడు ప్యాసయిన విద్యార్థులు చాలామంది ఉద్యోగాలు చేస్తూ ఉంటారు. కాని మెకానిజం లేనివలన ప్రాక్టికల్‌గా టైపురైటింగు పరీక్షను కండిషనులో ఉండటం సాధ్యం కాదు.

వచ్చే పరీక్షలలో ఒక్క హయ్యర్ గ్రేడుకే ప్రాక్టికల్సు పెట్టి మొదటి పరీక్షలలో చాలామంది విద్యార్థులు తప్పుటం మాత్రం భారం. అప్పటికి మాటికి 10 మంది కూడా ప్యాసు కారు. దీని ఫలితాలు ముఖ్యంగా అనుభవించేది విద్యార్థులే.

ఈ ప్రమాణాలలో అంటే ప్రిన్సిపుల్ పేపర్లు తీసివేస్తే వచ్చే ఫలితాలు యిటు విద్యార్థులు, అటు ఇన్‌స్టిట్యూట్ యజమానులు భరించాలి.

ఏ ప్రమాణాలను పెంచటం కోసం ఎస్. ఎస్. ఎల్. సి. తప్పిన వారిని పరీక్షలకు హాజరు కాకుండా చేశారో ఆ స్టాండర్డు దీనివల్ల పూర్తిగా వాడుపడిపోయాయి.

యీ నిర్ణయాలు వల్ల తేలేదేమంటే కొద్దిమందిని, కొంత ప్రాంతంవరివిస్ట్రిక్ట్ పుంచుకొని ప్రభుత్వమువారు యీ విషయాలను పరిగణన లోనికి తీసుకున్నట్లు తెలుస్తున్నది.

లోగడ ఉన్న ప్రమాణాలు ఉండిఉండాలంటే లోయర్‌గ్రేడుకు కూడా ప్రాక్టికల్ పరీక్ష ఉంచి, ప్రాక్టికల్సులో తప్పినవారికి ప్రాక్టికల్సుకే పరీక్ష పెట్టి, ఎస్. ఎస్. ఎల్. సి. తప్పిన విద్యార్థులను కూడా పరీక్షకు పిలిచి, రెండు పేపరుగా ఉన్న ప్రిన్సిపుల్ పేపరు యుద్ధరీతిగానే ఉంచవలెను.

లోయర్‌గ్రేడు ప్యాసయిన విద్యార్థులు టైపిస్టుగా ఆఫీసులలో, సంస్థలలోవారి కాతా మీద వారు పిలవబడేట్లు చేయుటకన్న ఇప్పుడు ఉన్న పూర్వ పద్ధతులనే కొత్తకలో బోర్డువారు తిరిగి ప్రవేశపెట్టారు.

ఇట్లు చేయడంవల్ల ప్రాక్టికల్సు పరీక్షలు ఉండటంవల్ల వచ్చే అనర్థాలు తెలంగాణా ప్రాంతం వారికి లేకుండా చేయుటకు యిటు ఇన్‌స్టిట్యూట్సువారికి అర్థికమంగా నష్టపడుతున్నప్పటికీ ఆదరణలు, మనిషి గంపు.

(విజయవాడ) — టి. వి. రంగారావు

• • •

చిన్నినీటి వనరులు

అయ్యా!

మన ప్రభుత్వ

మార్కెట్ ధరలు

గుంటూరు మార్కెట్

హైదరాబాద్, జనవరి 16 : కె. జయ... అండ్ కంపెనీ ఇస్మాన్‌గంజ్ నుండి.

జొన్నలు	
జొన్నలు	
జొన్నలు	
...వు	105-106
...దులు	9 -92
...కందులు (చిన్నవి)	80—82
...లు	110—115
...పములు	130—144
...లు	
...లు	155—156
...లు	56-60
...ము	68—82
...)	180—320
...పందు	125—175
...గడ్డ	50-60
...పములు	135—155
...గోధుమలు	—
...గోధుమలు	
...పములు	130—138
...గులు	200—240
...తి పలుకు చిన్నది.	166—176
...తి పలుకు పెద్దది	240—244
...దాలు	155—157
...తి గింజలు	68—72
...నూనె	43.75—44.00
...కందిపప్పు	116—119
...కంది పప్పు	104—105
...పప్పు	182—186
...కప్పు	150.00
...పప్పు	
...పప్పు	122—125
...పప్పు	
...కూలు	145—175
...కాయ	130—135

హైదరాబాదు పండి మార్కెట్

...బాద్ జనవరి 16 : సముద్రాల ...రి చంద్రయ్య, వెండి బంగారము, ...పది యాంబర్ బజార్, హైదరా... వెండి 43080.

1 కిలోగ్రాము రు. 360—00
10 గ్రాములు రు. 3—65

సాయ వసు ధరలు

...డు, 16 - 1 - 67 ...

...క్రొత్తవి 75 కి.	100
... రు.	37 13 49.50
	37.13 49.50
	— —
...	31.13 41.50
...గాడెం	31.13 41.50
	31.13 41.50
...	— —
...కాయలు	
...డెం	34.13 45.50
...	— —
...లు :	
	37.13 49.50

...య్యం

	100 కి.
... క్రొత్తవి	77 02
,,	77.02
...	
... క్రొత్తవి:	64.82
...డెం క్రొత్తవి:	64.82
,,	64.82
...	—
...కాయలు : క్రొత్తవి :	
...గడెం	70.93
: విత్తూరు	—
అముతాలపల్లి	—
...లు : విజయవాడ పాతవి:	77.02

...గ

... విజయవాడ	139.13
	150.00
	161.25
...రం	142.22
...జయవాడ	206.25
	206.00
	207.00
...రం	209.33
...జయవాడ	422.80
	411.00
	420.00
...రం	415.55
...రా లు	
... విజయవాడ కొత్తవి	79.00
	74.00
...	—
... విజయవాడ	145.00
	150.00
...	—
...జయవాడ	114 00
	115.00
...మదాలపల్లి	—
...నపల్లి విజయవాడ	—
...పొన్నలు	
...పురం శిల్పి	—

...పు	—
...డేల్లగూడెంలో 1 వ రకం	96.00
3 రకం	87.00
హిందూపురంలో మొదటిరకం	115.00
మూడవరకం	95.00
గిద్దూరులో మొదటి రకం	115.00
మూడవరకం	75.00
...కాల్లలో : మొదటిరకం	—
మూడవరకం	—
...పలో : 1 వ రకం	—
3వ రకం	—

జీడిపప్పు

నెల్లూరు, అమెరికన్‌రకం	1068.68
దేవాలి	—
బద్దలు	954.54
ముక్కలు	818.18

మిరప

గుంటూరు జి. 2. ఒకటవరకం	300.00
జి. 2 రెండవ రకం	290.00
జి. 2. చర్మ రకం	—

నెయ్యి

బంగోలులో	810.00

	కనిష్ఠం	గరిష్ఠం
గుంటూరులో	830 00	8[illegible]0 00

కొబ్బరికాయలు

(మిల్లుంటికి వరలు)	కొత్తవి:	పాతవి:
విజయవాడ :	370.00	440.00
రాజమండ్రి :		
పాలకొల్లు :	330.00	40[illegible].00

పసుపు

మద్గిరాలలో : కొమ్ములు	107.00
కొమ్ములు	—
దుంపలు	104.75
కడపలో : కొమ్ములు	110.00
దుంపలు	105.00

జనపనార

విజయవరం: మొదటిరకం	109.85
రెండవరకం	103.15
మూడవరకం	95.11
అమలాపురంలో: మొదటి రకం	—
రెండవరకం	—
మూడవరకం	—

మద్రాస్ మార్కెట్

వెండి ధరలు

మద్రాసు, జనవరి 16 :

వెండి కిలోగ్రాం	రు. 372.00
వెండిచిల్లరధర 10 గ్రాములు	రు. 3.75

బంగారం (14 కారెట్లు)

1 గ్రాము	రు. 9.00

నగల బంగారం (22 కారెట్లు)

1 గ్రాము	రు. 15.50

వేరుశెనగనూనె

తుమ్రాపు సిద్ధాంతపల్లి ఎల్లగా 100కిలో గ్రాములు రెడి	రు. 440.00

వేరుశెనగ కాయలు

80 కిలోగ్రాములు	రు. 173.00

ఆముదం

100 కిలోగ్రాములు తిరువణ్ణామలై	రు. 370.00

కొబ్బరినూనె

కోచిన్ ఎం. ఎస్.	రు. 79.50
అలెప్పీ	రు. 79.00
రాజా	రు. 79.00

వేరుశెనగపిండి

72 కిలోబస్తా	రు. 48.50

చెట్టుతో బస్సుఢీ

ఇద్దరి మృతి : 17 మందికి గాయాలు

హైదరాబాదు, జనవరి 14 : హైదరాబాదు నుంచి కడప వెళ్లే ఆర్. టి. సి. బస్సు ఒకటి బస్సు సంధ్యకు ఆరు కిలోమీటర్ల దూరంలో ఒక చింతచెట్టుకు ఢీకొనడం వల్ల ఇద్దరు మరణించారు, మరో పది మంది గాయపడ్డారని నేడిక్కడి పోలీస్ కేంద్ర కార్యాలయానికి అందిన సమాచారాన్నిబట్టి తెలుస్తోంది.

చింతచెట్టు క్రింద ఇద్దరుగురు గ్రామస్థులు కూర్చొనివుండగా యీ చెట్టుకు బస్సు ఢీకొంది. అందువల్ల కూర్చున్నవారిలో ఒక వ్యక్తి అక్కడే చనిపోయాడు. సంధ్యారాత్రి సమయంలో మరొకరు చనిపోయారు.

ఏడుగురు ప్రయాణీకులు కూడా గాయపడ్డారు.

—:o:—

షేక్ అబ్దుల్లా విడుదల లేదు

—ప్రధాని ప్రకటన

కాలికట్, జనవరి 15 : శ్రీ ఆయుధ్రకాశ్ నారాయణ్ ప్రభృతులు కోరుతున్నట్లుగా సార్వత్రిక ఎన్నికలలోగా షేక్ అబ్దుల్లాను విడుదలచేసే అవకాశం ఎంతమాత్రంలేదని ప్రధానమంత్రి శ్రీమతి గాంధి నేడిక్కడ పత్రికలవారితో మాట్లాడుతూ అన్నారు.

జమ్మూ కశ్మీర్, మరికొన్ని ఇతర రాజకీయ పార్టీలు కోరుతున్నట్లు కాశ్మీరులో ఎన్నికలను వాయిదా వేస్తారా అన్న ప్రశ్నకు ప్రధాని జవాబిస్తూ అన్ని విషయాలను పరిశీలించి ఎన్నికల వలనం లేదీలను నిర్ణయించిన దని, సంధువల్ల కాశ్మీర్‌లో ఎన్నికలను వాయిదావేసే అవకాశం ఉండదని అన్నారు.



ఉత్తరప్రదేశ్‌లో దుర్భిక్ష ప్రాంతాలలో కరువు పనులు సాగుతున్నాయి. చిత్రంలో ఆగ్రాష్ట్రంలో దేఘరియా జిల్లాలో వాడిపూర్ గ్రామంలో రోడ్డు నిర్మాణం పనిలో జనం నిమగ్నమై వుండటాన్ని చూడవచ్చు.

మరో 5 అసెంబ్లీ స్థానాలకు జనసంఘ అభ్యర్థులు

హైదరాబాద్, జనవరి 15—మరో 5 అసెంబ్లీ స్థానాలకు ఇప్పుడు భారతీయ జనసంఘం తమ అభ్యర్థులను ప్రకటించింది. ఇందులో ఇద్దరు మహిళలు.

ఈ 5 తో కలిపి జనసంఘం రాష్ట్రం మొత్తంమీద పోటీచేస్తున్న స్థానాలు 85. 7 పార్లమెంటు స్థానాలకు కూడా జనసంఘం పోటీ చేస్తున్నట్లు ఇదివరకే ప్రకటింపబడింది.

ఇప్పుడు క్రొత్తగా ప్రకటింపబడిన 5 అసెంబ్లీ స్థానాలలో 1. అదిలాబాద్ జిల్లా నిర్మల్ నియోజకవర్గానికి శ్రీ మహమ్మద్ ఫకీరుద్దీన్, 2. వరంగల్లు జిల్లా—జనగాం శ్రీ సారిరెడ్డి.

3. కరీంనగర్‌జిల్లా—కాలాపూరం టి. గోపాలరావు, 4. పాణ్జారాబాద్ సి.హెచ్. శంకరయ్య,

4. కరీంనగర్ అహ్మద్ మెహిసిన్.

—:o:—

సభాపతి శీనుబ్బారెడ్డితో పోటీకి శ్రీ రామిరెడ్డి నిర్ణయం

హైదరాబాద్, జనవరి 15: కర్నూలు జిల్లాలోని కోయిలకుంట్ల నియోజకవర్గం నుంచి శాసనసభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డితో ఇండిపెండెంట్‌గా పోటీ చేయడానికి శ్రీ కె. రామిరెడ్డి నిశ్చయించుకొన్నారు. కాంగ్రెస్‌వాది అయిన శ్రీ రామిరెడ్డి కాంగ్రెసు టికెట్‌కోసం దరఖాస్తు చేయలేదు. సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి గత ఎన్నికలలో పోటీ లేకుండా ఎన్నికయ్యారు.

"ఆర్థిక వనరులు పెంపొందించాలి"

ఖమ్మం పురపాలక సంఘానికి ప్రభుత్వం సలహా

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 15: మానవ మార్గాలను అన్వేషించడంద్వారా తమ ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచుకొనవలసిందిగా ఖమ్మం పురపాలక సంఘానికి రాష్ట్రప్రభుత్వం సలహా ఇచ్చింది. మున్సిపాలిటీ వస్తులబకాయి లన్నింటిని వెంటనే వసూలు చేయాలనీ, పారిశుద్ధ్యపు పరిస్థితులను మెరుగుపరచడానికి కూడా ప్రభుత్వం సూచించింది.

ఖమ్మం పురపాలక సంఘం 1963—64 సంవత్సరం పరిపాలనా నివేదికపై ప్రభుత్వం చేసిన ఉత్తర్వులపై వ్యాఖ్యానాలు చేయబడినవి.

మెడక్, నిర్మల్ పురపాలక సంఘాల పరిపాలన నివేదికలు కూడా విడుదలయినవి. 1963 జూలై ఒకటవతేదీన గ్రేడ్ పొందబడిన మెడక్ పురపాలకసంఘం పరిపాలన సంతృప్తికరంగా లేదని, నిర్మల్‌పురపాలక సంఘం నిర్వహణ సంతృప్తికరంగా వున్నదని ప్రభుత్వం పేర్కొన్నది.

బీహార్ బాధితులకు భీమవరం తాలూకా గ్రామాలధాన్యసహాయం

హైదరాబాద్, జనవరి 15 : బీహార్ అనావృష్టి బాధితుల సహాయనిధికోసం ఒక లోకోత్సవంలో పశ్చిమ గోదావరిజిల్లా భీమవరం తాలూకాలోని 16 గ్రామాల రైతులు 1,116 బస్తాల ధాన్యం విరాళంగా ఇచ్చారని ఆంధ్రప్రదేశ్ సంస్థానదుర్యవందలి నేడిక్కడ ఒక ప్రకటనలో తెలియజేసింది.

గుడ్ పహాన్‌కు ఆంధ్ర ప్రభుత్వ బహుమతి

హైదరాబాద్, జనవరి 15—మహిళా చక్ర' బహుమతి పొందిన విజయ కమాండర్ ఫుల్లు ఎ. ఎస్. గుడ్‌పహాన్‌కు ఆంధ్రప్రభుత్వం 7,500 రూపాయలు నగదు బహుమతులు మంజూరు చేసింది.

ఎన్నికల రంగం:

పరస్పరం ఓటమికి కమ్యూనిస్టుల కృషి

న్యూఢిల్లీ, జనవరి 15 : భారత దేశంలో కమ్యూనిస్టు ఉద్యమ చరిత్రలో మొట్టమొదటిసారిగా సార్వత్రిక ఎన్నికలలో కమ్యూనిస్టులు రెండు వర్గాలుగా పోటీ చేస్తున్నారు.

కాంగ్రెసును గద్దె దింపడమే వీరి ఉభయుల లక్ష్యమైనా చాలా రాష్ట్రాలలో ఉభయుల మధ్య అవగాహన లేక పోవడం వల్ల పోటీ కాంగ్రెసును వోడించడానికి మారుగా వారు ఒకరిని మరొకరు వోడించుకోవడానికి ఉపకరిస్తాయి.

కేరళ, మహారాష్ట్రలలో పూర్తిగాను, బీహార్, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, అస్సాంలలో పాక్షికంగాను ఎన్నికల సర్దుబాట్లు కుదిరాయి. పశ్చిమ బెంగాల్, అస్సాంలలో అలాంటి సర్దుబాటు సాధ్యమయ్యే సూచనకాని గోచరి చడంలేదు.

అనేకమైన పార్లమెంటరీ శాసన సభ నియోజక వర్గాలలో అతివాద కమ్యూనిస్టులు, మితవాద కమ్యూనిస్టులు ఒకరితో ఒకరు పోటీ చేస్తున్నారు.

అతివాద, మితవాద కమ్యూనిస్టు పార్టీలు తమ వున 130 లోకసభ స్థానాలకు, 1200 శాసన సభస్థానాలకు అభ్యర్థులు పోటీ చేయనున్నవి.

1962లో కమ్యూనిస్టు పార్టీ ఒకటిగా ఉన్నప్పుడు 137 లోక సభ స్థానాలకు, 833 శాసన సభ స్థానాలకు పోటీ చేసింది.

ఆంధ్రప్రదేశ్‌లో అతివాద కమ్యూనిస్టులు 8 లోక సభ స్థానాలకు, 69 శాసనసభ స్థానాలకు మితవాదులు 12 లోకసభ స్థానాలకు, 80 శాసన సభ స్థానాలకు పోటీ చేయనున్నారు.

ఉభయ పార్టీల మధ్య విభేదం ఆంధ్ర, పశ్చిమబెంగాల్‌లో తీవ్రంగా ఉంటుంది. పశ్చిమ బెంగాల్‌లో మితవాదులు 10 లోక సభ స్థానాలకు 57 శాసనసభా స్థానాలకు, అతివాద కమ్యూనిస్టులు 16 లోకసభ స్థానాలకు 143 శాసనసభ స్థానాలకు పోటీ చేయనున్నారు.

అతివాదులు కాంగ్రెసుకు అనుకూలంగా ఉన్నారని మితవాదులు ఆరోపిస్తున్నారు.

శ్రీయుతులు ఎస్. ఎ. డాంగే, హిరేన్ ముఖర్జీ, శ్రీమతి రేణువక్రవర్తి, ఇంద్రజిత్ గుప్తా, భవానీసేన్, శ్రీయుతులు జ్యోతిబాసు, హరికిషన్‌సింగ్ సూర్జిత్, ఎ. కె. గోపాలన్, ఇ. ఎం. ఎస్. నంబూదిరిపాడ్, పి. రామమూర్తి లు ఎన్నికలో పోటీ చేయనున్న ప్రముఖులు.

శ్రీ సుందరయ్య, శ్రీ బి. టి. రణదివే, ప్రమోద్‌దాస్ గుప్తాలు పోటీ చేయడం లేదు.

శ్రీమతి గాంధీ పట్ల రాజేశ్వరరావు వ్యతిరేకత

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 15 : "కాంగ్రెస్ ఎన్నికలకూడా, ముఖ్యంగా జాతిని అస్థిరత పరిచ్చిన శ్రీమతి ఇందిరాగాంధిని ప్రధాన మంత్రికావడానికి భారత కమ్యూనిస్టుపార్టీ అంగీకరించదని కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ చండ్రరాజేశ్వరరావు నేడిక్కడ అన్నారు.

ఎన్నికలయిన తర్వాత ప్రధానమంత్రి పదవికి మొరార్జీదేశాయ్‌కంటే శ్రీమతి ఇందిరాగాంధినే తాను సమర్థిస్తానని శ్రీ ఎస్.ఎ. డాంగే చేసిన ప్రకటనను ఆయన దృష్టికి తేగా, శ్రీ డాంగే ఏ సందర్భంలో ఈ విషయం చెప్పారో తనకు తెలియదని అన్నారు. కమ్యూనిస్టుపార్టీకి సంబంధించినంతవరకు ఇది ఆచరణసాధ్యమైన పైభిక్షాదాన, కాంగ్రెసేతరులు, ముఖ్యంగా దేశంలో లూపాయిమాలకు ఎలువ త్యాయి నిర్ణయం తీసుకుని ఆర్థిక సరళీకరణ కల్పించిన శ్రీమతి ఇందిరాగాంధి ప్రధాన మంత్రికావడానికి కమ్యూనిస్టుపార్టీ అంగీకరించదని శ్రీ రాజేశ్వరరావు అన్నారు.

పోటీనుండి మిరాజ్‌కరు ఉపసంహరణ

బొంబాయి, జనవరి 15—ఉత్తర బొంబాయి నియోజకవర్గంలో శ్రీ వి. కె. కృష్ణమేనన్ అభ్యర్థిత్వాన్ని బలపరుస్తూ తమ పార్టీకి చెందిన శ్రీ ఎస్. ఎస్. మిరాజకర్ అభ్యర్థిత్వాన్ని ఉపసంహరించుకోడానికి అతివాద కమ్యూనిస్టు పార్టీ మహారాష్ట్ర శాఖ నేడు నిర్ణయించింది.

ఉత్తర బొంబాయి నియోజకవర్గ హోటర్ల సంఘాలలో పరస్పరం సంతృప్తికరమైన అవగాహన కుదిరినందున అతివాదకమ్యూనిస్టులు పై నిర్ణయం తీసుకున్నారు.

మరికొందరు మితవాద కమ్యూనిస్టు అభ్యర్థులు

ఏలూరు, జనవరి 15 : మితవాద కమ్యూనిస్టు పార్టీ తరపున పరి 3 అసెంబ్లీ స్థానాలకు, 2 లోక్ సభ స్థానాలకు అభ్యర్థుల పేర్లు ప్రకటింపబడ్డాయి.

ఆచి బ్లీ.

1. విశాఖపట్టణం—ఎం. భద్రమూర్తి శర్మ.

2. అనకాపల్లి—శ్రీకాకుళపాటిదుర్గాంబ

3. ఎల్లారెడ్డి (రిజర్వు) :—వెంకటులు

లోక్‌సభ.

1. మచిలీపట్టణం : బొల్లిముంత శివరామకృష్ణ.

మిర్యాలగూడ: తరుట్ల లక్ష్మీనరసింహారెడ్డి.

నెల్లూరు జిల్లాలో పాదిలి నియోజక వర్గంలో లోగడ ప్రకటింపబడిన శ్రీ కె. గురుస్వామిరెడ్డి కాక శ్రీ పానికొమ్ము కాశిరెడ్డి పోటీ చేస్తారని ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు సమితి తరపున శ్రీ వై. వి. కృష్ణరావు ప్రకటిస్తున్నారు.

11 శాసనసభస్థానాలకు ఎస్. ఎస్. పి. పోటీ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 15—రానున్న ఎన్నికలలో రాష్ట్రంనుంచి పోటీ చేసేందుకు శాసన సభా స్థానాలలో 11 మంది అభ్యర్థులను, లోక్ సభకు ఒకరిని సంయుక్త సోషలిస్టు పార్టీ రాష్ట్ర సంఘం నిర్ణయించింది.

శాసన సభ స్థానాలకు ఎస్. ఎస్. పి. అభ్యర్థులుగా ఈ క్రింది వారిని నిర్ణయించారు.

పసుపూరం (రిజర్వు) శ్రీ ముసలాపాండుమూర్తి, కమలాపురం—శ్రీ బద్దాన రెడ్డి, పెద్దపూరాజగూడెం—శ్రీ బద్రివిఠల్ పిట్టీ, తాండూరు—శ్రీ సిద్ధప్ప పాటూర్ (అర్థిక మంత్రి చెన్నారెడ్డికి వ్యతిరేకంగా) కల్వకుర్తి : శ్రీ బి. సత్యనారాయణరెడ్డి, కమ్మూలు : శ్రీ టి. కె. ఆర్. శర్మ, నంద్యాల : శ్రీ ఎన్. మల్లికార్జునప్ప, తాడికొండ : శ్రీ రావెల సోమయ్య, కావూరు: శ్రీ కె. బుల్చిరాయుడు, కనిగిరి: శ్రీ అబ్దుల్ రవూఫ్, తణుకు: శ్రీ ఎస్. రామారావు.

పెద్దపల్లి లోక్ సభ స్థానానికి శ్రీ ఎం. బి. రాజన్నను కాని శ్రీ ఎల్లయ్య కాని పోటీ చేస్తారు.

రాష్ట్ర ఎస్. ఎస్. పి. పార్లమెంటరీ సంఘం కార్యదర్శి శ్రీ ఎం. బి. రాజన్నను నే డిక్కడ మాట్లాడుతూ, సికింద్రాబాద్ (జనరల్) శాసన సభ నియోజకవర్గంలో పోటీచేస్తున్న శ్రీ బి. ఎస్. మహదేవ్ సింగ్‌ను బలపరచాలని తమ పార్టీ నిశ్చయించిందని చెప్పారు.

కోడుమూరు, పత్తికొండ, దోన, నందికొట్కూరు, చార్మినార్, ఘాట్‌కేసర్, జీడిమెట్ల, శాసన సభ స్థానాలకు, హైదరాబాద్, సికింద్రాబాద్ పార్లమెంటరీ నియోజక వర్గాలకు అభ్యర్థులను నిర్ణయించే విషయం పార్టీ పరిశీలనలో కలదని ఆయన అన్నారు.

స్వతంత్రపార్టీ అంచనాలు

న్యూఢిల్లీ, జనవరి 15—ఈ ఎన్నికలలో స్వతంత్ర పార్టీ ప్రధాన అభ్యర్థి తమ ఒక్క సంఖ్యను రెట్టింపు చేసుకోవడంగా వుంది. ఇందువల్ల లోక్ సభలో తన బలం ఇప్పటికంటే రెట్టింపు కానలదని అది ఆశిస్తున్నది. తద్వారా గుర్తింపబడిన పార్లమెంటరీ ప్రతిపక్షం కాదలుస్తున్నది. ఇందుకు కనీసం 50 మంది లోక్‌సభ సభ్యులు అవసరం.

లోక్‌సభకు గల 520 సీట్లలోను 170—180 సీట్లకు ఈ పార్టీ ఇప్పుడు పోటీ చేయదలుస్తున్నది. 1962 లో కూడా ఇంతే మందిని నిలబెట్టింది. అయితే అప్పుడు లోక్‌సభ సీట్ల సంఖ్య 494. అంటే గత దఫాకంటే ఇప్పుడు పోటీకి ఈ పార్టీ అభ్యర్థుల నిష్పత్తి కొంచెం తక్కువగా వుండుచున్న మాట.

1962 లో స్వతంత్ర పార్టీకి వచ్చిన వోట్ల నిష్పత్తి 8.5 శాతం. ఈ ఎన్నికలలో అది 17 లేదా అందుకు మించిన శాతం కావచ్చునని అంచనా వేస్తున్నది. ఇందువల్ల తన అభ్యర్థుల సంఖ్యను 25 నుంచి 60 వరకు పెంచడానికి వీలువస్తుందని.

ఈ శాసన సభ నియోజక వర్గాలలో ఎన్నికకి పోటీ చేయగలదనేది ఇంకా తుది నిర్ణయం జరగలేదు. కాని ఇప్పటి మూడవ లేదు బట్టి 1200 నుంచి 1500 మంది స్వతంత్ర పార్టీ అభ్యర్థులు వివిధ రాష్ట్ర శాసన సభలకు పోటీ చేయగలరని తెలుస్తున్నది.

ఒరిస్సా—కాశ్మీర్‌లో మినహా మిగిలిన అన్ని రాష్ట్రాలలోను ప్రధానంగా స్వతంత్ర పార్టీ అభ్యర్థులు అసెంబ్లీ సీట్లకు పోటీ చేస్తున్నారు.

లోక్‌సభకు ఇప్పటికి 125 మంది అభ్యర్థుల పేర్లు ప్రకటించారు. మిగిలిన 50—70 మంది పేర్లు వామినేషనులు దాఖలు చేసే తేదీనాటికి నిర్ణయిస్తారు. లోక్ సభకు పోటీలో రాష్ట్రాల వారీ వివరాలు ఇవి :—

ఆంధ్ర 13. అండమాన్‌లు 1. బిహార్ 12. బొంబాయి 3. గుజరాత్ 20 హరియానా 1. హిమాచల్ 1. కేరళ 1. మద్రాసు 6. మహారాష్ట్ర 1. మైసూరు 7. రాజస్థాన్ 14. గోవా 1. యు. పి. 24.

ఈ పార్టీ అభ్యర్థుల ఎన్నికలో 1962 కన్నా ఇటీవల ఒక తేడా వుంది. 1962 లో ముందుగా 100 మంది అభ్యర్థులను నిలిపారు. చివరకు రాష్ట్ర పార్టీ శాఖల ఉల్లంఘన వల్ల ఈ సంఖ్య 180 వరకు వెళ్లింది. కాని ఇప్పుడు జాగ్రత్తగా పరిశీలనలు జరిపినందున ఎన్నికయ్యే అవకాశం బాగా వున్నవారిని, పూర్వ చరిత్ర గలవారిని వున్నవారిని మాత్రమే పోటీకి ఎన్నిక చేయడం జరిగింది.

ఈ ఎన్నికల పలితం మీద పార్టీ నాయకులకు గట్టి విశ్వాసం కలుగడానికి వెనుకాడుతున్నారు. ఇందులో మొదటిది పార్టీ కార్యక్రమ శ్రీ మసాని చెప్పినట్టు 'కాంగ్రెసు వ్యతిరేక వెల్లువ' కాంగ్రెసును పక్కకు ఎన్నికల దుందుడుకులకు, పెరుగుతున్న స్వతంత్ర పార్టీ పాలిగలదని శ్రీ మసాని అంటున్నారు. ఈ పార్టీకి మరొక సడలిన రెండవ కారణం—ఒరిస్సా, రాజస్థాన్, లలో ప్రతిష్టాత్మకతో ఎన్నికల ఒప్పందాలు కుదరడం. ఇందువల్ల ప్రతిష్ఠాత్మక పోటీలకు అవకాశం వుండదని అంచనా.

తమ పార్టీ అభ్యర్థులలో, పీఠగురు వ్యక్తులు, అరడజనుమంది మాజీ సంస్థానాధీశులు ఇంకా మిగిలిన వారందరూ రైతులు, వృత్తి వర్గాల అంటే లాయర్లు, డాక్టర్లు ఉపాధ్యాయ వర్గాలకు చెందినవారుగా వున్నారని శ్రీ మసాని వివరించారు. అంటే దుకాణదారులు, వ్యాపారులు, మాజీ—న్యాయమూర్తులు, మాజీ—సైన్యాధికారులు లేదా యూనియన్ ప్రతినిధులు కూడా కొందరు ఈ పార్టీ అభ్యర్థులుగా లేక పోలేదు.

యు. ఎన్. ఐ

"కాంగ్రెసుకు హెచ్చు సీట్లు రాగలవు" కామరాజ్ విశ్వాసం

కరూర్, జనవరి 15 : రానున్న ఎన్నికలలో కాంగ్రెసేతర పార్టీలు లోగడకంటే ఎక్కువ స్థానాలను గెలుచుకోగలవని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్ నేడు పేర్కొన్నారు.

ఇక్కడ జరిగిన ఆర్కాట్‌జిల్లా కాంగ్రెసు కార్యకర్తల సభలో శ్రీ కామరాజ్ మాట్లాడుతూ, దేశం దేశం ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను పరిశీలించేందుకు సమర్థమైన, స్థిరమైన ప్రభుత్వం అవసరమని అన్నారు. ఈ సమస్యలను ధృఢంగా ఎదుర్కొని, వ్యక్తులను భుజాన వేసుకొని సాధ్యమైన చేయగలిగినది. కాంగ్రెసుపార్టీ ఒక్కటేనని ఆయన చెప్పారు. నిర్దిష్ట కార్యక్రమాలు, విధానాలతో ప్రతి పక్షాలు ప్రజల ముందు వస్తున్నాయని శ్రీ కామరాజ్ అన్నారు. కాంగ్రెసుకు బదులు వేరేదానికి ప్రజలు స్వాగతిస్తున్నారు పరిస్థితులు కనబడుతుంటే కూటమి తమదేనని ఆయన అన్నారు.

కడపజిల్లా కాంగ్రెస్ ఎన్నికల నిర్వహణ కమిటీ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 15 : కడపజిల్లాలో కాంగ్రెసు ఎన్నికల ఉద్యమమును నిర్వహించుటకు ప్రత్యేకించి జరుపుటకు, ఒక ఎన్నికల నిర్వహణ కమిటీని, ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పి. తిమ్మారెడ్డి నియమించారు.

ఈ ఎన్నికల నిర్వహణలో ఈ దిగువవారు సభ్యులుగా ఉంటారు. శ్రీయుతులు వై. ఆదినారాయణరెడ్డి (ఎం.పి.), డాక్టర్ డి.ఎస్. రెడ్డి (జిల్లాపరిషద్‌అధ్యక్షులు), మాజీశాసనసభ్యుడు శ్రీ పి. బసిరెడ్డి శాసనసభ్యులు, శ్రీయుతులు పి. బాలిరెడ్డి, నాగిరెడ్డినుబ్బారెడ్డి, ఎ. వెంగలరెడ్డి, శ్రీయుతులు ఎం. దిబ్బారెడ్డి (అనుముల పడుగు) జైరంపాషా(రాయచోటి), కె. నారాయణరెడ్డి (వెన్నముక్కపల్లి), పి. కృష్ణారెడ్డి (రూకవంటిపల్లి), రిటైర్డు డిప్యూటీ కలెక్టర్, హుసేన్‌సాహెబ్ (కేర్ ఆఫ్ డి.సి.సి. ఆఫీసు), మాజీ శాసనసంబంధి సభ్యులు ఆర్. సీతారామయ్య, మంటపంపల్లి, రమణారెడ్డి జిల్లాపరిషత్ అధ్యక్షులు, శ్రీ డి. నరసింహారెడ్డి కమిటీ జస్టిస్‌రూగా వ్యవహరిస్తారు.

కడపజిల్లా కాంగ్రెసు కమిటీ కార్యాలయంలో పనిచేసేవారు తమ కార్యాలయం నెల కొల్పుతారు.

—:o:—

మండల కాంగ్రెసు నాయకుల ఎన్నికల అభ్యర్థుల సమావేశం

18 వ తేదీన సిటీ కాంగ్రెసు కార్యాలయంలో ఏర్పాటు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 15 నగరంలోని మండలమండల్ కాంగ్రెసు అధ్యక్షులు, కార్యదర్శులు, నగరంనుంచి లోక్‌సభకు, అసెంబ్లీకి నిర్ణయించబడిన కాంగ్రెసు అభ్యర్థుల సమావేశం జనవరి 18వ తేదీ సాయంకాలం 4 గంటలకు సిటీకాంగ్రెసు కమిటీ కార్యాలయములో జరుగుతుంది.

అదేరోజున సాయంకాలం 6 గంటలకు సిటీ కాంగ్రెసు కార్యాలయంలోనే మునిసిపల్ కాంగ్రెసుపార్టీ సమావేశం జరుగుతుంది.

కాంగ్రెసు ఎన్నికల కార్యక్రమానికీ, పొత్తు ఖరారుకు ఈ రెండు సమావేశాలు ఏర్పాటు చేయబడినవి.

తుర్కపాడులో కాంగ్రెసు ప్రచార సభ

4 వ తేదీ రాత్రి 10 గంటలకు నందిగామ తాలూకా తుర్కపాడు గ్రామంలో స్థానిక కాంగ్రెసు ఆధ్వర్యంలో సభ స్థానిక కాంగ్రెసు ప్రముఖ కార్యకర్తయగు శ్రీ అ. వ వోలు అనంతరామయ్యగారి అధ్యక్షతన జరుపబడెను. ఈ సభకు విశిష్ట కేంద్ర జల విద్యుత్ శాఖా మాత్యులు డాక్టర్ కె. యల్. రావుకు శ్రీ వంగవీటి రామచంద్రరావు స్వాగత వక్తయగును. తీరని రచిసభకిచ్చిన "పంచ రత్న మధ్యమములు" పుస్తకాన్ని ఆవిష్కరించి తమ తరువాత జరుగబోయే నియోజకవర్గ కాంగ్రెసు అభ్యర్థి శ్రీ రేచాల బుచ్చిరామయ్య గారిని, నందిగామ నియోజకవర్గ కాంగ్రెసు అభ్యర్థి శ్రీ అమసుమల్లి సూర్యనారాయణ, డాక్టర్ కె. యల్. రావుగారున్నూ ప్రజలను తమ వాగ్ధాటితో మెప్పించి కాంగ్రెసు అభ్యర్థులనే గెలిపించవలసినదిగా వారు సరిగారుగారి అధ్యక్షతన 10 గ్రామముల కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెసు ఎన్నికల నిధి వసూళ్ళు

కొంచెంతక్కువగా రూ 6 లక్షలు మాత్రమేనని అయ్యదేవర వెల్లడి

న్యూఢిల్లీ, జనవరి 15: అఖిలభారత కాంగ్రెసు సమితి ఎన్నికల నిధికి కొంచెం తక్కువగా అనుమానం ప్రకటించిన ఇతరులు ఆలోచనలు లోపాలు లోపాలకా శ్రీ అయ్యదేవర వెల్లడి చేసారు.

1962 లో ఎ. ఐ. సి. సి. కి 60 లక్షల రూపాయలు లభించినప్పటికి, నవీన సార్వత్రిక ఎన్నికల అవసరాలకు ఎ. ఐ. సి. సి. వసూళ్ళు చేయడానికి నిర్దిష్టమైన సెంట్రలైజ్డ్ పద్ధతులేమీ లేవని అయన అన్నారు.

కాంగ్రెసు ఎన్నికల నిధికి ఇంకా ఎంత మొత్తం వాగ్దానం చేసి ఉన్నది, దేశం మొత్తంమీద ఎన్నికల అవసరాలకు పార్టీకి ఎంత మొత్తం కావలసి ఉన్నది అయన వెల్లడించలేదు.

మీనన్‌కు టికెట్ ఇవ్వని విషయమై ప్రత్యేకంగా బొంబాయి ప్రదేశ్ కాంగ్రెసు సంఘంవారు ఏకగ్రీవంగా తీర్మానాలను మార్చరాదని కేంద్ర ఎన్నికల సం

ఇంకా మావ్ ప్రత్యర్థుల అధికారం చెల్లుబడి

రెడ్ ఫ్లాగ్ ఒప్పుకోలు: "విప్లవ వ్యతిరేకులతో తీవ్ర పోరాటం"

టోక్యో, జనవరి 16:

మావ్ శత్రువులు తాము సుస్థిరంగా నిలువగలిగిన ప్రాంతాలలో "పార్టీ, రాజకీయ, ఆర్థిక రంగాలలో అధికారం" ఎంతో కొంత ప్రమాణంలో ఇప్పటికీ చెలాయిస్తూనే ఉన్నారని మావ్ ఆధిపత్యం క్రింద నెలువడుతున్న రెడ్ ఫ్లాగ్ పత్రిక నిన్న ఒప్పుకున్నది.

"కార్మికవర్గం విప్లవకారులకు, పార్టీలో అధికారంలో ఉండి, పెట్టుబడిదారులపంథాను అనుసరిస్తూన్న కొద్ది మంది వ్యక్తులకు (శ్రీ లియుషావోచీని, పార్టీ ప్రధాన కార్యదర్శి ... శ్రీ టెంగ్‌సియావో — సింగులను పెరుపెట్టి చెప్పకుండా) మధ్య అరుగుతున్న పోరాటం తీవ్రమైనది, జటిలమైనది సుదీర్ఘమైనది. విప్లవ వ్యతిరేకమైన రిజిషనిస్టుల కంపుకోటలను ఒకదాని తరువాత ఒకటిగా స్వాధీనం చేసుకోవలసిఉన్నది. కార్మిక వర్గం తిరిగిగెలుచుకున్న స్థానాలు పటిష్టం చేసుకోవలసిఉన్నది." అని కూడా ఆ పత్రిక తెల్పింది.

మావో ప్రత్యర్థులు తమను పడగొట్టడానికి ప్రయత్నించిన వారిని బర్తరఫ్ చేయటమో ఖైదుతో పెట్టడమో జరిగిందని, ఆత్మరక్షణకై వారు "రక్షక సైన్యం" ఏర్పాటు చేసుకున్నారని ఆ పత్రిక ఆరోపించింది.

అయితే ఈ నాడు జరుగుతున్న విప్లవ పోరాటంలో "మావో పట్ల, ప్రజల పట్ల విధేయత చూపుతున్న విశాలమైన సైన్యం మన వద్దన ఉన్నది" అని కూడా శ్రీ చెన్ పోవా సంపాదకత్వాన వెలువడుతున్న ఆ పత్రిక తెలియజేసింది.

మావో ఆధిపత్యంలో పనిచేస్తున్న మన సైనా వార్తాసంస్థ ఈ వ్యాసం ప్రతులను పంచిపెట్టింది.

శ్రీ లియును, ఆయన అనుయాయులను పడగొట్టేందుకు జరుగుతున్న పోరాటం ఇంకా పూర్తి కాలేదనీ, కార్మికసంఘాలను స్వాధీనం చేసుకోవలసిందిగా జనవరి 1వ తేదీ శ్రీ మావ్ ఆదేశించింది లగాయతూ, తీవ్రవిరోధాలను ఎదుర్కోవలసివచ్చిందని రెడ్‌ఫ్లాగ్ స్పష్టంచేసింది.

మావో వర్గం "ఘనవిజయాలను" పంపాదించిందనీ, "బూర్జువా అభివృద్ధి నిరోధక వర్గం అన్ని రంగాలలోనూ పతనమవుతోంద"నీ ప్రధానమంత్రి శ్రీ చౌ ఎన్ లై నిన్న అల్బేనియా ప్రతినిధి వర్గంతో పల్కిన దఢంభాలకు ఇది పూర్తిగా భిన్నంగా ఉన్నది.

మావ్ వర్గం సన్నాహాలు

చైనాలోని వివిధ ప్రాంతాలలో మావు—సె—టుంగ్‌ను, బలపరుస్తున్న శక్తులు తమ ప్రత్యర్థులపై దాడి జరిపేందుకు శీఘ్రగతిని సంఘటిత మవుతున్నాయని నవ చైనా వార్తాసంస్థ నేడు తెలియజేసింది.

అయితే మావు శత్రువులు ఇప్పటికీ సుస్థిరంగానే ఉన్నారనీ, వారు కొత్తగా ఎదురు దాడి జరుపుతున్నారనీ కూడా ఆ సంస్థ వివరించింది.

మావు అనుకూల శక్తులు ఇంకా తీవ్రమైన ప్రతిఘటనను ఎదుర్కోవలసివస్తున్నదని పెకింగు నుంచి వార్తలు అందుతున్నప్పటికీ, చైనాలో మావ్ అనుకూల శక్తుల పరిస్థితి చాలా గొప్పగా ఉన్నట్లు నవచైనా వార్తాసంస్థ చిత్రించింది.

"పార్టీ కేంద్ర సంఘం, మంత్రిమండలి, ఏకవేత కార్యక్రమాల సంఘం ఇటీవల ఇచ్చిన పిలుపు" పట్ల దేశవ్యాప్తంగా కార్మిక వర్గం విప్లవకారులు సంతృప్తితోనూ ఆందుకుంటున్నారని కూడా ఆ వార్తాసంస్థ తెలియజేసింది.

పోలిట్ బ్యూరోలో మరో ముగ్గురు సేనానులకు స్థానం

జెనీవా, జనవరి 15: చైనా సైన్యం లోని మరో ముగ్గురు సేనానులకు కమ్యూనిస్టు పార్టీ పోలిట్‌బ్యూరో సభ్యత్వం ఇవ్వబడిందని పెకింగులోని యుగోస్లావియా వార్తాసంస్థ విలేకరి తెలియజేశారు.

యె చీన్—యింగను, నిజ జనరల్—చెన్, సుయాంగను వైస్‌లకు పోలిట్ బ్యూరోలో కొత్తగా సభ్యత్వం లభించింది.

ఇప్పటికు చైనా సైన్యంలో ఉన్న తొమ్మిది మంది సేనానులలో ఎనిమిదిమంది మ్యూనిస్టుపార్టీ పోలిట్ బ్యూరో సభ్యులన్నమాట.

తొమ్మిదవసేనాని పెంగ్‌టూహువాయ్‌కి పోలిట్ బ్యూరో నుంచి అధికార రీత్యా తొలగించకపోయినా, ఆయన ఇప్పటు నిజానికి సభ్యుడు కాడని యుగోస్లావియా వార్తాసంస్థ విలేకరి తెల్పారు.

చూపే తొలగింపుకై రెడ్‌గార్డుల సూచన

టోక్యో, జనవరి 15—చైనాలో పీపుల్స్ రాంగ్రెసు స్థానంలో సంఘం అధ్యక్షుడు మార్షల్ చూటెను పదవీచ్యుతుణ్ణి చేయాలని రెడ్‌గార్డులు కోరినట్లు, పెకింగ్‌లోని ప్రభుత్వభవనాల ఎదుట చేసిన వెలిసిపోస్టర్లు సూచించాయి.

"దండిపోటు సేనాని" గా పేరు మోసిన జనరల్ హైలాంగు "విప్లవ వ్యతిరేక కుట్రలో" పాల్గొంటున్నట్లు కూడా ఈ పోస్టర్లు పేర్కొన్నాయి.

మార్షల్ చూటే వయస్సు 70 సంవత్సరాలు. అంతర్యుద్ధం మధ్యలోనూ కొనసాగుతున్న కాలంలో ఆయన చైనా కమ్యూనిస్టు సైన్యానికి సేనానిగా పనిచేశారు. గత పదేళ్లుగా ఆయన మావ్—సే—టుంగు విధానాలను వ్యతిరేకిస్తూ, పార్టీ శ్రేయస్సుకు, ప్రభుత్వ శ్రేయస్సుకు విరుద్ధంగా పని చేస్తున్నట్లు అభిప్రాయపడబడింది.

ప్రజలలో క్రమ శిక్షణా రాహిత్యం

రాష్ట్రపతి విమర్శ: గురు గోవింద్‌పై సంపుటాల ఆవిష్కరణ

న్యూఢిల్లీ, జనవరి 16: చిత్తశుద్ధత లేమి, క్రమశిక్షణారాహిత్యాలతో దేశం బాధపడుతున్నదనీ, వత్యమేమిటో తెలిసినా దానిని ఆచరించటం జరగటంలేదనీ, రాష్ట్రపతి డా. రాధాకృష్ణన్ నిన్న యిక్కడ అన్నారు.

గురు గోవిందసింగ్ పాలేషన్‌వారు గురు గోవిందసింగ్ జీవితం గురించి, ఆయన బోధన లను గురించి తయారు చేసిన ముప్పయి సంపుటాలను రాష్ట్రపతిభవన్‌లో జరిగిన ఉత్సవంలో ఆవిష్కరిస్తూ, కులవిద్వేషాలను నిరసించవలసిందని మన గురువుల మనకు చెప్పారనీ, కాని మనం కులాలమధ్యతిరి తిగి జీవం పోసి పోషిస్తున్నామని ఆయన విమర్శించారు.

ప్రయత్నిస్తున్నామని ఆయన వివరించారు.

ఈ ఉత్సవానికి, గురుగోవిందసింగ్ పాండేషన్ అధ్యక్షులు పాటియాలా మహారాజ, మద్రాసు గవర్నర్ శ్రీ ఉజ్జల్‌సింగ్, ఢిల్లీ మేయర్ శ్రీ నూరుద్దీన్ అహమద్, పాండేషన్ యితర సభ్యులు హాజరైనారు.

గురుగోవిందసింగ్ జీవితం "బోధనలపై ఈ సంపుటాలు ఇంగ్లీషులోనూ, 15 భారతీయ భాషలలోను ప్రచురితమైనాయి. గురుగోవిందసింగ్ 300 జన్మదినోత్సవ సందర్భంగా వీటిని ప్రచురణ జరిగింది.

విజ్ఞానవ్యాప్తికి పాండేషన్ చేస్తున్న కృషిని రాష్ట్రపతి అభినందించారు.

అంతకుముందు ఈ సంపుటాలను పాటియాలా మహారాజ రాష్ట్రపతికి బహూకరిస్తూ, ఈ పుస్తకాలు జాతీయ సమైక్యతకు దారితీసి గురుగోవిందసింగ్ త్యాగాలు, సహనశీల కృత్యాలను ప్రజలకు గుర్తుచేయగల ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.



విజయవాడలో జరిగిన జాతీయ వెయిట్ లిఫ్టింగు పోటీలలో ప్రథమముడునవచ్చిన శ్రీ బరోబర్‌సింగు (ఢిల్లీ) ద్వితీయ స్థానం శ్రీ కె. సుబ్బారావు (ఆంధ్ర) తృతీయ స్థానం శ్రీ పి. ఎస్. సంధూ (సర్వీసెస్) లకు లభించింది.

వెయిట్ లిఫ్టింగ్

సర్వీసెస్‌కు ఛాంపియన్ షిప్

19వ జాతీయపోటీల పూర్తి

విజయవాడ, జనవరి 16: ఇక్కడ జరిగిన 19వ జాతీయ వెయిట్ లిఫ్టింగ్ పోటీలు నిన్న "భారత్రీ" పోటీతో పూర్తి అయినవి.

రైల్వేకన్నా ఎక్కువ పాయింట్లు సాధించి సర్వీసెస్‌జట్టు బర్‌ద్వాన్ షీల్డు కైవసం చేసుకున్నది.

ఢిల్లీకి చెందిన బలబీర్‌సింగ్ ఇంతవరకు ఇతరులకు సాధ్యంకాని ఆంధ్రకు చెందిన కాబినేని ఈశ్వరరావు 'రికార్డు'ను అధిగమించి 890 పవుళ్లు బరువు ఎత్తగలిగాడు.

మద్రాసు రాష్ట్రం యితర రాష్ట్రాలకన్నా ఎక్కువ పాయింట్లతో కుప్పుస్వామి నాయుడు ట్రాఫీని గెల్చుకున్నది.

శ్రీ టి. జె. మత్తయ్ "భారత్రీ" బిరుదు మూడవసారి దక్కనగా లభ్యమైంది. పాయింట్‌లను యీ క్రింది విధంగా చూడగలరు. ఆయా జట్టు ఆధ్వర్యంలో ఉత్తమ స్థానాల క్రమంచుకున్నాయి.

సర్వీసెస్‌జట్టు 75, రైల్వేస్‌జట్టు 55 మద్రాసు 21 ఢిల్లీ 9 ఆంధ్ర 6 హైదరాబాద్ 4 ఒరిస్సా 3 యు. పి. 2 కేరళ బెంగాలులు చెరి ఒకటి.

భుజబీర్‌సింగ్ భారతీ పిడిలో హెవీ—వెయిట్ ఛాంపియన్‌షిప్ గెల్చుకున్నాడు.

హెవీ వెయిట్ పోటీలో బలబీరసింగ్ 890 పవుళ్లు బరువు ఎత్తి కొత్త రికార్డు స్థాపించాడు.

ఈ దిగువ ఫలితాలు (హెవీ స్టాచ్‌బెర్క్ వెయిట్‌ల వరుసలో యివ్వబడ్డాయి:

1. భుజబీర్‌సింగు (సర్వీసెస్) 270 230, 300, 800
2. శాక్యాతసింగు (సర్వీసెస్) 240 210, 291, 300, 750
3. ఇబ్బుగం (మద్రాసు) 245, 195 285, 725.
4. బల్లియవాలా (రైల్వేస్) 230, 210, 280, 720.
5. రఘుసందనశర్మ (ఢిల్లీ) 245, 200, 255, 700.
6. గోవిందగుహ (బెంగాల్) 240, 200, 250, 690.

హెవీ వెయిట్ (1) బలబీరసింగ్ (ఢిల్లీ) 290, 245. 355, 890

(2) కె. సుబ్బారావు (ఆంధ్ర) 275 215, 310, 800.

(3) పాలోసింగ్ సంధూ (సర్వీసెస్) 265 210, 295, 770.

(4) చంద్రశేఖరనేట్టి (రైల్వే) 244 225, 300, 770.

(5) అర్జున్‌సింగ్ (సర్వీసెసు) 240, 220, 290, 770.

(6) ప్రీతంసింగ్ (రైల్వే) 255, 195, 260, 716.

1967 లో భారత్రీగా ఎన్నికైన శ్రీ టి. జె. మత్తాయ్

ఉస్మానియా 3 వికెట్‌లకు 76

బొంబాయిలో యూనివర్శిటీ క్రికెట్ ఫైనల్స్

బొంబాయి, జనవరి 16—ఇక్కడ జరుగుతున్న యూనివర్శిటీ క్రికెట్ ఫైనల్స్ పోటీలో నేడు ఉస్మానియా లంచ్ వేళకి 3 వికెట్‌లకు 76 పరుగులు చేసింది. నాగేష్ 34 జయంతిలాల్ 26 లతో ఆడుతున్నారు.

అస్సాం ఫుట్‌బాల్ జట్టు పయనం

గౌహతి, జనవరి 15—17 మంది అసాంగాంధ్రుడుల అస్సాం ఫుట్‌బాల్ జట్టు నేడిక్కడనుంచి హైదరాబాద్ బయలు దేరింది. అక్కడ జరుగనున్న 23వ జాతీయ ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్ పోటీలలో పాల్గొంటుంది.

డెల్టాల మురుగు పారుదల పథకాలు

రు 25 కోటు ఖర్చు: రెండుదశలలో అమలు: డాక్టర్ కె. ఎల్. రావు సూచన

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాద్, జనవరి 16:

డెల్టా మురుగు పారుదల పథకాలకు దాదాపు 25 కోట్ల రూపాయలు అవుతుందని. అది రెండు దశలుగా అమలు చేసుకోవచ్చునని. కేంద్ర నీటి పారుదల, విద్యుచ్ఛక్తి శాఖా మంత్రి డాక్టర్ కె ఎల్ రావు యిరాళ జేగం పేట నివాసాశ్రయంలో "ఆంధ్రపత్రిక" ప్రతినిధితో మాట్లాడుతూ తెలియజేశారు.

డాక్టర్ రావు ఈ వేళ ఢిల్లీనుంచి నేరుగా హైదరాబాద్ వచ్చారు. ఆయన నివాసంలో ఆయన కలుసుకోగా శ్రీశైలం వెళ్లారు.

డెల్టా మురుగు పారుదల పథకాలు గురించి డాక్టర్‌రావు ఆయన అన్నారు: "రు. 12 కోట్లు మొదటిదశలో అవుతుంది. అందులో రెండు కోట్ల రూపాయలు వేతనాలకు నిధేయారకద్రవ్యం అవుతుంది. ప్రపంచబ్యాంకును కూడా సహాయం అడగబోతున్నాను."

"ప్రవీణులనుంచి నీటిపారుదల అనుభవం జరిపి నప్పుడు ఎంతో సంబంధపడుతుంది కాకుండా రక్షించబడుతుంది. రాష్ట్రప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం కూడా ఈ విషయంలో మంచి శ్రద్ధలో పనిచేస్తున్నవి."

"మొదటిదశలో ఉప్పుటేరు వెడల్పుచేసి పథకంకింద యినిడివుంది. ఇందుకు డ్రెడ్జర్లు అవసరం. ఇవి విదేశాలనుంచి తెప్పించవలసి ఉంటుంది."

డాక్టర్ రావు, చీఫ్‌ఇంజనీర్లు శ్రీ ఎం. ఎ. రహమాన్, శ్రీ బి. ఎస్. రెడ్డి, శ్రీ మల్లారెడ్డి, అదనపు కార్యదర్శి శ్రీ జి. ఎ. నరసింహారావు ప్రభృతులతో రాష్ట్రంలోని నీటిపారుదల పథకాలు, విద్యుచ్ఛక్తి పథకాల ప్రగతివివరాలు గురించి చర్చలు జరిపారు.

గో సంరక్షణకు పాటిల్ దీక్ష

బొంబాయి సభలో ప్రకటన

బొంబాయి, జనవరి 15: దేశంలో గో సంరక్షణకు పిలుపునంత మేరకు తాము కృషిచేయగలమని రైల్వేమంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ నేడు ప్రమాణ చేశారు.

బొంబాయి ప్రదేశ్ కాంగ్రెస్ సంఘం ఏర్పాటు చేసిన కాంగ్రెసు కార్యకర్తల శిబిరంలో శ్రీ పాటిల్ మాట్లాడుతూ ఇలా అన్నారు: "గో సంరక్షణకు, పశు పోషణకు పూర్తిశంకరాచార్యకన్నా నేనే క్రమ కృషి చేశాను. నేనా పత్రికజ్ఞుల నెరవేర్చలేకపోతే, నేను యిప్పటి పదవిలో ఉండను.

లండన్, జనవరి 15: నైజీరియా పక్షంవారు, నైజీరియాలో జాతివివక్షత వలన చావేగర్గంవారు యిక్కడ పరస్పర వ్యతిరేక ప్రదర్శనలు జరపడంతో కొట్లాట జరిగింది. పలువురికి గాయాలు తగిలాయి.

ఎన్నికలలో కాంగ్రెసు విజయం తథ్యం

రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ పి. తిమ్మారెడ్డి స్పష్టీకరణ

హైదరాబాద్, జనవరి 16: వచ్చే సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెసుకు విజయం తప్పకుండా లభించగలదని విశ్వాసం తనకు కలదని రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ పి. తిమ్మారెడ్డి నేడిక్కడ చెప్పారు.

కడప, కర్నూలు, అనంతపురం, చిత్తూరు, పశ్చిమగోదావరిజిల్లాలలో పర్యటించి శ్రీ తిమ్మారెడ్డి తిరిగివచ్చారు. ప్రజలు కాంగ్రెసుపట్ల మనుముఖులుగా ఉన్నారన్నారు. రాష్ట్రంలో కాంగ్రెసు ఒక్కటే సుస్థిరమైన ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయగలదని దేశమైక్యకు పరిరక్షించ జనని ప్రజలు భావిస్తున్నారని అయన అన్నారు.

అధికార కాంగ్రెసు అభ్యర్థులపైన అసంతృప్తిచెందిన కొందరు కాంగ్రెసువారులు పోటి అభ్యర్థులను నిలబెట్టడానికి ప్రయత్నిస్తున్నారని కొందరుమంది కాంగ్రెసు అభ్యర్థులు కాంగ్రెసుకార్యకర్తలు తనకు ఫిర్యాదు చేశారన్నారు. ఈ ప్రయత్నం లుకూడా విఫలమైనదని అభిప్రాయం తనకు కలిగిందన్నారు.

ఈ దిగువ రాష్ట్ర శాసనసభ నియోజకవర్గాలకు కాంగ్రెసు అభ్యర్థుల పేర్లను ప్రకటించారు.

నిడ్దిపేట: శ్రీ వి.వి. రాజు నిశాఖపట్నం 2, శ్రీ సుధాకర్లదాయుడు.

చెన్నూరు: శ్రీమతి యతిరాజారావు.

నల్గొండ— శ్రీ శ్రీనివాసరావు.

కోయంబత్తూరు, జనవరి 16— తమ వ్యవసాయ నియోజకవర్గమైన పొల్లాచి నుంచి ఈ జిల్లాలోని గోబిచెట్టిపాలయంకు వెళ్లిన కేంద్ర ఆహారమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం లోకేసభ నియోజకవర్గానికి నామినేషన్ దాఖలు చేసిన వారిలో మొదటివారు. అయన జిల్లా రెవిన్యూ ఆఫీసర్ శ్రీ పి. పి. శ్రీనివాసరావు ముందు తమ నామినేషన్ దాఖలు చేశారు.

వాషింగ్‌టన్ కైరోల సంబంధాల సమస్య

ఇరుదేశాలమధ్య తీవ్రంగా చర్చలు

కైరో, జనవరి 15: అమెరికా, అరబ్ రిపబ్లిక్‌ల మధ్య భావి సంబంధ బాంధవ్యాలు ఏ విధంగా ఉండాలి అనే విషయంపై ఈ రెండు దేశాల రాజధాని నగరాలలోను గత రెండువారాలుగా చర్చలు తీవ్రంగా జరుగుతున్నాయి.

అమెరికాలో అరబ్‌రిపబ్లిక్ రాయబారి రెండు పర్యాయాలు అమెరికా విదేశాంగమంత్రి శ్రీ డీన్‌రస్క్‌ను కలుసుకున్నారు. అట్లాగే అమెరికా రాయబారి కైరోలో అధికారులను అనేక పర్యాయాలు కలుసుకుంటున్నారు. రెండు పక్షాలవారుకూడా చాలా బిగ్గరగా మాటలాడుకుంటున్నారని తెలియవచ్చింది.

అమెరికా వియత్నాంలో అనుసరిస్తున్న వైఖరిని కమ్యూనిస్టుదేశాల తర్వాత అంతటగుర్తుగా దుయ్యబట్టి దేశం సమైక్య అరబ్ రిపబ్లిక్ ఒక్కటే.

కైరో రేడియో 150 మిలియన్ డాలర్ గోధుమలు గత ఏడాదిగా అమెరికా మంజూరు చేయకుండా ఉంచింది. పోతే ఈ రెండు దేశాల మధ్య సంబంధాలు ఒక బద్దలుచేయలేని రుచిరితేతువు ఈ గోధుమల సరఫరా ప్రారంభం కాకపోవచ్చును.

అమెరికా తమ దేశంపై ఆర్థిక ఒత్తిడిని తగ్గిస్తున్నదని అధ్యక్షుడు నాజర్ ఇటీవల ప్రసంగంలో బహిరంగంగా ప్రకటించారు.

ఇది ఇట్లావుండగా రష్యా, అరబ్‌రిపబ్లిక్‌లకు 650 వేల టన్నుల గోధుమ అమ్మదానికి ఇష్టపడుతున్నట్లు ప్రకటించారు. సమైక్య అరబ్‌రిపబ్లిక్ ఈ గోధుమల విలువను, ప్రత్తి మొదలగు ఇతర పదార్థాల ఎగుమతిద్వారా చెల్లించుకుంటుంది.

తూర్పు గోదావరి మిల్లర్ల వివాద పరిష్కారం

రాజమండ్రి, జనవరి 15: తూర్పు గోదావరిలో రైస్‌మిల్లర్లకు, జిల్లా కలెక్టరుమధ్య అత్యాధికమైన బ్యాండుకి పట్టిన తర్వాత తమ తమ వ్యాపారాన్ని ప్రారంభించారు. బియ్యం బ్యాండు విషయమై ఏర్పడిన వివాదం కారణంగా దీనిలోను 20 నుంచి వారు తమ వ్యాపారాన్ని నిలుపుదేశారు.

ఎక్కువకెక్కడుతో మరిన బ్యాండు ప్రకారం మిల్లర్లు బియ్యంలోని 60 శాతం ఎగుమతులకు, 40 శాతం స్థానిక వాడకానికి నిర్మాతకెక్కేశారు, 60 శాతం మిల్లర్లు తమ మిగతా నిల్వలుంచడానికి ఏర్పాటు జరిగింది.

సివిల్ సప్లయిల కమిషనర్ శ్రీ జి.పి. గ్రోవర్ నిన్న ఇక్కడకు వచ్చి మిల్లర్లతో పలువురు చర్చలు సాగించారు. కంటిశం బియ్యం ఎవ్వరికి ఇవ్వాలనే విషయమైన తుది నిర్ణయం త్వరలో హైదరాబాద్‌లో జరుగుతుందని ప్రభుత్వ మిల్లర్లకు తెలియజేశారు.

యూనివర్శిటీ క్రికెట్ ఫైనల్స్

1956 నుంచి రైల్వేలు జట్టు విడవకుండా గెలుస్తూ వచ్చిన షీల్డును విజయవాడలో జరిగిన జాతీయ పోటీలలో సాధించి ఘనలాలు గెల్చుకున్నది. రైల్వే డి: [illegible] టెండెంట్ పి. ఎల్. చోప్రానుంచి షీల్డును తీసుకుంటున్న సాయుధ బలాల కెప్టెన్.

---

* * ఆకాశవాణి * *

[తెలుగులో వార్తలు: ఉ॥ 6; మ॥ 1.50 సా॥ 7:] ఇంగ్లీషు వార్తలు ఉ॥ 8 మ॥ 1.30: సా॥ 6; రా॥ 9.

బుధవారం, జనవరి 18

హైదరాబాద్ -ఎ

(405.4 మీటర్లు)

ఉ. 6.00 దేవతారం 6.10 భక్తి రంజని 6.45 సూక్తిముక్తావళి 6.50 వాద్యగోష్ఠి 7.15 కె.ఆర్. సుబ్రహ్మణ్యం 7.45 శాస్త్రీయ సంగీత్ 8.30 ఎం.జె. రావు.

మ. 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 మహిళాసమాజం 1.40 చిత్రాలపాట 2.00 లలితసంగీతం 2.20 కన్నడ పాటలు.

సా. 5.30 స్థానిక ప్రకటనలు 5.35 ఎం. వెంకటగోపాల్ 5.50 పద్యపఠనం 6.05 ప్రాంతీయవార్తలు 6.25 ముఖ్య ప్రకటనలు 6.30 వ్యవసాయ విషయాలు 7.15 దీక్ష 7.50 భారత దర్శన 7.35 చిత్రసీమ 7.45 ఎం.జి. గణపతి 8.00 'వ్యాధ మూర్తి' గణపతి 9.45 ఎం.జి. రవడి 10.00 పద్మభట్ట కవిత్వ 10.40 జనగణమన.

హైదరాబాద్ -బి

కడప (333.3 మీటర్లు)

విశాఖపట్నం (322.6 మీటర్లు)

సా. 5.30 నుండి రా. 10.40 వరకు

ఉ. 6.00 ఎ వరకు 11.45 ఎస్. బాలాంబ.

మ. 12.30 ఎ వరకు 6.10 వాద్యసంగీతం 2.20 ఎ వరకు.

సా. 5.30 ఎ వరకు 7.15 ఎ వరకు 9.30 ఎ వరకు 10.40 జనగణమన.

విజయవాడ

(357.1 మీటర్లు)

ఉ. 6.00 వందేమాతరం 6.10 భక్తి రంజని 6.45 సూక్తిముక్తావళి 7.10 హైదరాబాద్ ఎ వరకు 10.25 క్రికెట్ 11.45 పాటశాలలకు.

మ. 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 మహిళాసమాజం.

సా. 5.30 స్థానిక ప్రకటనలు 5.35 లలిత సంగీతం 6.05 వాద్యబృందం 6.30 వంటకీమలు 7.30 కె.ఎల్. కైగల్ 7.40 ఈ నెల పాట 7.45 రవడి 8.30 చిత్ర తరంగిణి 9.30 ఢిల్లీనుండి రవి 10.00 గురుగోవిందసింగ్ 10.35 జనగణమన.

మద్రాసు—ఎ

(41[illegible] మీటర్లు)

ఉ. 6.00 వందేమాతరం 6.40 బజారు ధరలు 6.55 వాద్యగోష్ఠి 7.35 పాటలు 8.15 ఎ. శ్రీదేవి 8.45 చిత్రగానం 9.45 సంగీత రూపకం 10.00 పద్యాలు.

మ. 12.40 ఎ వరకు 1.00 పెళ్లిపాట 1.30 వాద్యగోష్ఠి 1.45 చిత్రగానం 3.20 రికార్డు సంగీతం.

సా. 5.30 పెళ్లిపాట 5.45 కణ్ణాంబ 6.20 చిత్రగానం 6.45 పద్యాలు 8.00 నాటిక 8.30 రూపకం 9.45 మృదంగం 10.00 ఎ. శ్రీదేవి 10.30 చిత్రగానం 11.00 ఎస్. బాలసుబ్రహ్మణ్యం 12.00 జనగణమన.

మద్రాసు—బి

(211.3 మీటర్లు)

ఉ. 6.00 ఎ వరకు 6.45 ఎ వరకు 7.15 సంగీత మంజరి.

మ. 12.30 పాటశాలలకు.

సా. 6.05 ఎ వరకు 6.20 వాణిజ్య వార్తలు 6.45 ఎ వరకు 7.15 చిత్రగానం 8.00 నాటిక 8.20 వాద్యగోష్ఠి 10.35 జనగణమన.

సభలు - సమావేశాలు

పైలవరం పంచాయతిసమితి జాతీయ ఉపాధ్యాయ సంఘ తృతీయ వుపసభలు జనవరి 26, 27, 28 తేదీలలో కొండపల్లి కమ్యూనిస్టు టౌన్ సెంటరులో జరుగుతాయి.

తెలుసుకొని బాగుపడండి!

పిల్లలు పుట్టుక అవటంతోనే వారికి అనారోగ్యాలు.

తమకు అవటం వల్ల అన్నిబాధలూ హాయిగా ఉన్నాం!

పెళ్లి అయ్యాక తోటనరుకుం యిలాగే దండాలంటే కొంత కాలం పిల్లలు పుట్టకుండా చూడు కోవాలి

కాంపత్రుమాలు అనుభవంలేనుడు పద్ధతులతో పరిచయం అనుభవిస్తున్నారు.

ప్రపంచంలోని పెద్దడాక్టర్లు కనిపెట్టిన, నమ్మదగిన 60 మార్గాలు "సంతానము" అనే తెలుగు పుస్తకంలో వున్నాయి. అపుపరం లేనపుడు గర్భం రాకుండా ముందుగా తగుజాగ్రత్తలు తీసుకోవలసిన జాగ్రత్తలు, పసిపిల్లలను రోగాలులేకుండా, పుష్టిగా ఆరోగ్యంగా, ఎత్తుపళ్ళు లేకుండా పెంచే మార్గాలు, అపుపరమైన చోట్ల, బాధ్యతతోబాటు ఏ ఎక్కడ మార్గాలు, వివరాలు "సంతానము" అనే తెలుగు పుస్తకంలో వ్రాశారు. అనేక సంసార సమస్యలను పరిష్కరించే అపూర్వగ్రంథం. మీరు చదివితే రాలేసిన పుస్తకం. వెల రూ 3.50 పోస్టు ఖర్చులు ఉచితం. దేశసేవకులు, అధికారులు, ఆంధ్రకు ఉత్తరం వ్రాస్తే మీకు కూడ ఒక పుస్తకం పంపితే మీ పోస్టు ద్వారా పంపబడును...

శభాష్! రాముడు ఇంకొక ఆవుని కొన్నాడు

ఇది ధనము యొక్క సద్వినియోగము!

రాముడు సస్య సమృద్ధితో వృద్ధిలోకి వచ్చుచున్న ఒక వ్యవసాయ దారుడు. అతడు తన ధనమును సద్వినియోగము చేస్తున్నాడు. అతడు తన పొలములో ఎల్లప్పుడు ఉత్తమ రకమైన విత్తనములనే వాడుతున్నాడు. వైజ్ఞానిక పద్ధతిలో పంటలను మార్చుచున్నాడు. నీటి పాయదల సదుపాయములను పూర్తిగా ఉపయోగించుకొని లాభమును పొందుతున్నాడు. ఇంతే గాక, అతడు తన భూమిని సారవంతముగా చేసికొనుటకు ఎల్లప్పుడు సమతూక మిశ్రమములో ఫాలీస్ వారిచే తయారు చేయబడ్డ ఎరువులను వాడతాడు. టాటా ఫైసన్ క్రిమి సంహారిణులు పంటలను సురక్షితముగా నుంచును. ఈ రెండు వస్తువులు ఎంతో సంతృప్తిగా లభించును. వీటిని వాడుట వలన ఎక్కువ మరియు మంచి పంట లభించును.

TATA FISON RALLIS TREE BRAND FERTILIZERS AND PESTICIDES

ఫెర్టిలైజర్‌లు మరియు క్రిమి సంహారిణులతో సమృద్ధి!

SHBI-RF-85 TEL 7

Printed and Published for Nagesware Rao Estates Private Ltd. by S. Rathakrishna at the Andhra Patrika Press, Gandhi Nagar, Vijayawada-3. Editor: S Sambha Prasad, Phone: Vijayawada 5667, 5226.